ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శుక్రవారం 19, మే 2023 16 పేజీలు



## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీకి క్యాబినెట్ ఆమోదం

2వ పేజీలో...





ఇరిగేషన్ స్థలం మొత్తం 23 ఎకరాల్లో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు

అతి త్వరలో పంపిణీ చేస్తామన్న మంత్రి పువ్వాడ



అవినీతిమయంగా మారిన భద్రాచలం గ్రామపంచాయతీ ..?

కాసులు కురిపిస్తున్న ఏజెన్సీ చట్టాల నిబంధనలు

యూసీ నెంబర్‌ల పేరుతో లక్షల దోపిడీ ..?

నో టెండర్ .. నో గ్రామ సభ .. ఆ అధికారి చేసిందే శాసనం

అభివృద్ధి పనులన్నీ అధికార పార్టీకి చెందిన ఆ ఒక్కడికే

పంచాయతీ నిధులు భారీ స్థాయిలో వరదల ఖర్చులకు మళ్ళింపు

భద్రాద్రిలో అధికారికంగా 11,761 గృహాలు, యూసీ నెంబర్‌ల పేరుతో వందలాది గృహాలు

2022 -23లో 92 శాతం ఇంటి పన్ను చెల్లించిన భద్రాద్రి వాసులు

వరదల్లో ప్రభుత్వం ఇచ్చిన సుమారు రూ.1.11 కోట్లలో భారీ అవకతవకలు?

జిల్లా స్థాయి అధికారుల అండదండలతో అవినీతికి తెరలేపిన అధికారి?

త్వరలో బదిలీ కాబోతున్నానని తెలిసే అవినీతి పనులకు కౌంటర్ తెరిచిన అధికారి ..?

వివరాలు 2 లో..

# పర్సంటేజీల.. పంచాయతీ

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం గ్రామపంచాయతీ పర్సంటేజీల పంచాయతీగా మారిపోయిందని, అవినీతి మత్తులో కూరుకుపోయిందని ఆరోపిస్తూ ఇటీవల గిరిజన సంఘాలు జిల్లా, రాష్ట్ర అధికారుల దృష్టికి ఆధారాలతో లిఖిత పూర్వకంగా తీసుకువెళ్లాయి. పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణానికి నిత్యం వందలాది మంది భక్తులు దేశం నలుమూలల నుండి వస్తుంటారు. అటువంటి భద్రాచలం పట్టణాన్ని సర్వ సుందరంగా, ఆధ్యాత్మికంగా తీర్చిదిద్ది భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాల్సిన గ్రామపంచాయతీ అధికారులు వ్యక్తిగత స్వార్ధంతో ధనార్జనే ధ్యేయంగా అభివృద్ధి పనులను మొదలుకుని పారిశుద్ధ్య పనుల వరకు ప్రతి పనిలోనూ చేతివాటం ప్రదర్శిస్తూ పర్సంటేజీల గ్రామపంచాయతీగా మార్చేశారు. గత 5 సంవత్సరాల పైబడి పాలకవర్గం లేకపోవడం వలన స్వయాన జిల్లా కలెక్టర్ ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇట్టి గ్రామపంచాయతీకి గ్రేడ్ 2 కార్యదర్శి డిప్యూటేషన్‌పై దుమ్ముగూడెం మండలం పర్ణశాల నుండి భద్రాచలం గ్రామపంచాయతీకి విధులు కేటాయించి సుమారు మూడు సంవత్సరాలు కావస్తున్నా నేటికి అర్హతను బట్టి పర్మినెంట్‌గా గ్రేడ్ 1 కార్యదర్శిని నియమించలేదు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అయిన జిల్లా కలెక్టర్ జిల్లా వ్యాప్తంగా పాలన పరంగా అను నిత్యం బిజీగా ఉండడం వలన ఈ గ్రామ పంచాయతీపై దృష్టి కేంద్రీకరించలేకపోవడం వలన స్థానిక కార్యదర్శి ఆగడాలకు అంతులేకుండా పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి.



## ఎన్టీఆర్ విగ్రహంపై హైకోర్టు స్టే

2 లో..



# హస్తం వీడనున్న రేణుక వర్గం?

పార్టీలో తన వర్గీయులకు న్యాయం జరగకపోవడమే కారణమా.?

కాంగ్రెస్ పార్టీలో మొదలైన వార్..

త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించనున్నట్లు సమాచారం



కొత్తగూడెం, ప్రభాతవార్త: ఎన్నో ఏళ్లుగా పార్టీలో ఉన్న వారికి న్యాయం జరగకపోవడం... అసలు ఎలాంటి అర్హతలు లేని వారికి అందలం ఎక్కించడం... పార్టీ పటిష్టత కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత గౌరవం దక్కకపోవడం వల్లనే కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు మొదలైంది. ఇక వార్ స్టార్ట్ అయినట్లేనని వార్తలు వినిపిస్తున్నాయి. హస్తం పార్టీని రేణుకా వర్గీయులు వీడిపోయే పరిస్థితులు దాపురించాయి. త్వరలో కార్యకర్తలతో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి రేణుకా చౌదరి నిర్ణయం తీసుకోనున్నట్లు కార్యకర్తలు చెప్పున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏ కార్యక్రమం చేయాలన్నా రేణుకా వర్గీయులను అడ్డుకోవడమే ప్రధాన కారణమని తెలుస్తోంది. భట్టి విక్రమార్క పార్టీ కోసం కష్టపడకపోయినా... ఎలాంటి కార్యక్రమాలు చేయకపోయినా పార్టీ అధినాయకత్వం కూడా అతని మాటకే గౌరవం ఇస్తోందని, అసలు పార్టీ కార్యక్రమాలన్నీ

2లో..




2లో..

## 'బహుళ అంతస్థుల నిర్మాణం'పై విచారణ

వార్త కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం

పూర్తి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్‌ను ఆదేశించిన ఆర్డీవో

రైతుబంధు సొమ్ము వాపస్ చేయక తప్పదా.?

బహుళ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా...?



8లో..

## రెవెన్యూ, అటవీ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ వీపి.గౌతమ్

# పర్సంటేజీల పంచాయతీ

(మొదటి పేజీ తరువాయి..)

**-యూసీ నెంబర్ల పేరుతో లక్షల దోపిడీ ..?**

గత మూడు సంవత్సరాల నుండి భద్రాచలంలో గల్లీ నుండి మెయిన్ రోడ్డులోని వ్యాపార సముదాయాల వరకు వందలాది నూతన గృహాలు, వ్యాపార సముదాయాలు మహానగరాలను మించి నిర్మిస్తున్నారు. ఇట్టి నిర్మించే ఏ ఒక్క భవనానికి పంచాయతీ నుండి అనుమతులు పొందిన దాఖలాలు లేవు. ఏజెన్సీ నిబంధనలకు విరుద్ధంగా 1/70 చట్టాన్ని తుంగలో తొక్కుతూ జీ -2కు మించి భవనాలు నిర్మిస్తున్న ఏ ఒక్క భవనాన్ని అడ్డుకుని చర్యలు తీసుకున్న పాపాన పోలేదు. పైగా జిల్లా స్థాయి నుండి పంచాయతీ స్థాయి వరకు భారీ మొత్తంలో ముడుపులు తీసుకుని సహకరిస్తున్నారని గిరిజన సంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి. ఇటీవల హరిత హోటల్ రోడ్డులో ఒక గిరిజన తెగకు చెందిన స్థలంలో నాలుగు అంతస్తులలో భారీ వ్యాపార భవనం నిర్మించారు. ఇట్టి అక్రమ నిర్మాణంలో జిల్లా అధికారితో పాటు పంచాయతీ సిబ్బందికి భారీ ముడుపులు ముట్టాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాక ప్రతి నూతన గృహాలు, ఇంటి పేరు మార్పులకు సంబంధించి యూసీ నెంబర్ల కేటాయింపులో భవనం కెపాసిటీని బట్టి రూ.15వేలు నుండి రూ.5లక్షల వరకు చేతులు మారాయని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఒక గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇంటి నెంబర్ల కేటాయింపుపై రాష్ట్ర స్థాయి అధికారులతో విచారణ జరిపిస్తే సుమారు రూ.1 కోటి నుండి రూ.2కోట్ల అవినీతి బాగోతం బయట పడుతుందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. భద్రాచలం గ్రామపంచాయతీ వ్యాప్తంగా 11,761 గృహాలు ఆన్‌లైన్ ద్వారా ఇంటి నెంబర్లు కేటాయించి పన్నులు వసూలు చేయడం జరుగుతుంది. ఇట్టి పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే మరెక్కడా లేని విధంగా 2022 -2023వ సంవత్సరానికి గాను 92 శాతం ఇంటి పనులు చెల్లించిన ఘనత భద్రాచలం వాసులకే దక్కింది. అయినా వేలాది గృహాలకు ఇంటి పన్ను చెల్లించడం లేదని నోటీసులు జారీ చేయడం వెనుక ఆంతర్యం ఏమిటని గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. 2022 -2023 సంవత్సరానికి గాను ఇంటి పన్నుల రూపంలో రూ.2,92,67,468లు కట్టాల్సి ఉండగా మార్చి 31,2023 నాటికి రూ.2,69,26,071లు గ్రామపంచాయతీకి చెల్లించి ఉన్నారు. ఇవే కాక యూసీ నెంబర్ కేటాయించిన వందలాది గృహాల నుండి లక్షలాది రూపాయల పనులు వసూలు చేస్తున్నారు. ఇట్టి పన్నుల రూపంలో వసూలు చేసిన ఏ ఒక్క రూపాయికి గ్రామసభ నిర్వహించి ప్రజల సమక్షంలో లెక్కలు చెప్పిన దాఖలాలు లేవు. ప్రతి మూడు నెలలకు గ్రామ సభ నిర్వహించి ప్రజల సమక్షంలో నిధుల సేకరణ ఖర్చులపై చర్చించాల్సిన పంచాయతీ సిబ్బంది ఆ దాఖలాలు ఎక్కడా కనిపించడం లేదు. కార్యదర్శిని పంచాయతీ అభివృద్ధి పనులపైన, నిధుల సేకరణ పైన, ప్రశ్నిస్తే ప్రతి ఒక్కటి ప్రత్యేక అధికారి అనుమతితోనే పనిచేస్తున్నానని, మీకేం సమాధానం కావాల్సిన ప్రత్యేకాధికారిని అడగండి అంటూ నిర్లక్ష్యపు సమాధానం చెప్తూ ప్రజలకు అందుబాటులో లేకుండా తిరుగుతున్నాడు. ఇటీవల బదిలీపై అవుతుందనే సమాచారం మేరకు భద్రాచలంలో నిర్మించిన వేలాది భవనాలకు, గృహ వ్యాపార సదుపాయాలకు యూసీ నెంబర్లు కేటాయిస్తూ లక్షలాది రూపాయల అక్రమ వసూళ్లకు తెర లేపారని ఇట్టి అవినీతి బాగోతంపై పూర్తి స్థాయి విచారణ చేపడితే రాష్ట్రంలోనే అత్యంత అవినీతి వంతమైన తిమింగలాలు ఈ పంచాయతీ నుండి బయట పడతాయని ఆదివాసీ గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-నో టెండర్ .. నో గ్రామ సభ .. ఆ అధికారి చేసిందే శాసనం**

రాష్ట్రం మొత్తంలో అన్ని గ్రామపంచాయతీలది ఒక తీరు .. భద్రాచలం గ్రామపంచాయతీది ఒక తీరు .. గ్రామపంచాయతీలో పంచాయతీ నిధుల నుం డి అభివృద్ధి పనులు చేపట్టాలన్నా .. ఇంటి పన్నులు కేటాయించాలన్నా .. సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎన్నిక చేయాలన్నా .. పాలకపక్షం ఉన్న చోట పాలకపక్షం ఆధ్వర్యంలో గ్రామసభ అను మతితోను, లేని చోట గ్రామసభల అనుమతితోను తీర్మానం చేసి ఆమోదింప చేస్తారు. కానీ దీనికి విరుద్ధంగా భద్రాచలం గ్రామపంచాయతీ గ్రామ సభ నిర్వహించడం అనే కార్యక్రమానికి తిలోధకాలు పలికి పంచాయతీ సిబ్బందే తీర్మాణం కాపీ తయారు చేసి ప్రత్యేక అధికారి అనుమతి తీసుకున్నామని మాయమాటలు చెప్పి అమలు చేస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇటీవల భద్రాచలంలో మూడు కోట్లపై నిధులతో చేపట్టిన అనేక అభివృద్ధి పనుల్లో అధికార పార్టీకి చెందిన ఒకే వ్యక్తి పనులు చేపట్టడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. అధికార పార్టీ అండదండలతో పాలనను పూర్తిగా అవినీతిమయం చేసిన కార్యదర్శిపై పూర్తి స్థాయి విచారణ జరపాలని, ఇతను చెప్పే మాయ మాటలను నమ్మి సమర్ధవంతమైన జిల్లా ఉన్నతాధికారి బధనం అవుతున్నాడని గిరిజన సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

**-వరదల్లో ప్రభుత్వం ఇచ్చిన సుమారు రూ.1.11 కోట్లలో భారీ అవకతవకలు ..?**

గత ఏడాది కని విని ఎరుగని రీతిలో సంభవించిన గోదావరి వరదల్లో భద్రాచలం పట్టణం అల్లకల్లోలమయంగా మారింది. ఇట్టి సమయంలో రాష్ట్ర నలుమూలల నుండి అనేకమంది సిబ్బంది గ్రామపంచాయతీ పారిశుద్ధ్యం పనుల్లో నిమగ్నమై పనిచేశారు. అంతేకాకుండా అంటువ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ పనుల కొరకు అధిక మొత్తంలో నిధులు ఖర్చుపెట్టారు. ఇటువంటి ఖర్చులకు సంబంధించి బిల్లులు ప్రభుత్వానికి సమర్పించడంలో భారీ స్థాయిలో అవినీతి జరిపినట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే ప్రతి రూపాయి .. పంచాయతీ అభివృద్ధికి ఖర్చు పెట్టాల్సి ఉండగా పంచాయతీ నిధులను దారి మళ్లిస్తూ వరదల సమయంలో ఖర్చు పెట్టారని, వీటిపై సమగ్ర విచారణ జరిపితే అంతులేని అవినీతి బయట పడుతుందని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. అంతేకాకుండా వరదల సమయంలో ఖర్చు పెట్టినట్లుగా ప్రభుత్వానికి నివేదించిన సుమారు రూ.1.11 కోట్ల పైబడి నిధులలో భారీగా అవినీతికి పాల్పడినట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. తక్షణమే భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ ఏర్పాటు చేసి ప్రజల సమక్షంలో పంచాయతీ నిధులు ఏ విధంగా ఖర్చు చేసింది, వరదలకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఏ విధంగా ఖర్చు చేసింది .. సమాధానం చెప్పా లని ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు. స్థానిక కార్యదర్శి దేనిపై వివరణ కోరినా .. ప్రత్యేకాధికారి చెపితేనే చేశానని, వారి అనుమతి తోనే ప్రతి ఒక్కటి చేస్తున్నానని, తాను చేసిన తప్పులను ప్రత్యేకాధికారిపై నెట్టే ప్రయత్నం చేస్తున్నాడని, అంతేకాకుండా నాకు జిల్లా కలెక్టర్ అండ దండలు ఉన్నాయని, నేను ఎన్ని ప్రయత్నాలు చేసినా నన్ను ఇక్కడి నుండి బదిలీ చేసే ప్రసక్తే లేదని, అంతేకాకుండా నాకు అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నాయని బహిరంగంగానే చెప్తున్నాడని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి.

**-స్వయాన సీఎం మెచ్చిన జిల్లా ఉన్నతాధికారికి మచ్చ తెస్తున్న గ్రామపంచాయతీ**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు సమర్ధవంతమైన అధికారిగా స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలో స్థానం సంపాదించుకున్నారు. జిల్లాలో ఎన్నో సమస్యలపై సమర్ధవంతంగా ఎదుర్కొనే సత్తా, నిబద్ధత కలిగిన అధికారిగా పేరుంది. దుమ్ముగూడెంలోని ఒక మారుమూల గుంపుకు అనుదీప్‌గుంపుగా నామకరణం చేసిన వైనం కలెక్టర్ పనితీరుకు అద్దం పడుతుంది. భద్రాచలంలో మునుపెన్నడూ కని వినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదలను జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి సమర్ధ వంతంగా ఎదుర్కొని ముఖ్యమంత్రి మన్ననలు పొందిన కలెక్టర్ అనుదీప్‌కు భద్రాచలం గ్రామపంచాయతీ అధికారుల పనితీరు వలన చంద్రునికి మచ్చ వలే అవినీతి కలంఖం అంటుకునే ప్రమాదం ఉందని ప్రజాసంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ అనుదీప్‌కు తెలియకుండా తెర వెనుక జరుగుతున్న అనేక అవినీతి బాగోతాలపై దృష్టి కేంద్రీకరించి స్వయాన ఒక నీతి నిజాయితీ కలిగిన అధికారితో విచారణ చేపడితే కోట్లాది రూపాయల అవినీతి బాగోతం బయట పడుతుందని, వీరికి సహకరించే జిల్లా అధికారుల బాగోతం బయటకు వస్తుందని గిరిజన సంఘాలు కోరుతున్నాయి.

# 'హస్తం' వీడనున్న రేణుకా వర్గం.?

(మొదటి పేజీ తరువాయి..)

విజయవంతం చేసే వారిని గౌరవించడం లేదంటూ కార్యకర్తలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎన్ని కార్యక్రమాలు భట్టి వర్గం ఎప్పుడూ సహకరించడం లేదు. రేవంత్‌రెడ్డి వెనుక మొత్తం రేణుకా చౌదరి వర్గీయులే ఉన్నారు. 20 ఏళ్ల నుంచి ఉన్నా ఆమె ప్రమేయం లేకుండా డీసీసీని ప్రకటించిస్తున్నారు... భద్రాచలం ఎమ్మెల్యేకు నాలుగు పదవులు ఇచ్చారు... ఆయన ఏ పదవికీ న్యాయం చేయడం లేదు. అలాంటి వారికే గౌరవం ఇచ్చి కష్టపడే వారికి పదవులు లేకుండా పనికిరాని వారికి పదవులు ఇస్తున్నారు. దీంతో రేణుకా వర్గం అంటే పార్టీలో పట్టించుకోవడం లేదు. ఆమె వర్గీయులకు పదవులు తీసేసి తమకు అనుకూలమైన వారికే ఇస్తున్నారు. డీసీసీ కేటాయింపులో కూడా వ్యత్యాసం ఉంది. దీంతో కార్యకర్తల్లో అసంతృప్తి ఏర్పడింది. కార్యకర్తలకు న్యాయం జరగకపోవడంతో బయటికి వచ్చే అవకాశం ఉంది. వార్ నడుస్తోంది.

తన వర్గీయులకు న్యాయం జరగకపోతే రేణుకా చౌదరి బయటికి వచ్చేస్తారని కార్యకర్తలు చెప్తున్నారు. ఏది ఏమైనా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో మొదలైన ముసలం బయటపడే అవకాశం ఉందని, ఇది చిలికి చిలికి గాలివానలా మారనుందా అని పలువురు వేచి చూస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీలో మొదలైన వర్గపోరు ఎటువైపునకు దారి తీస్తోందో వేచి చూడాల్సి ఉంది.

# ఎన్టీఆర్ విగ్రహంపై హైకోర్టు స్టే

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయదలచిన కృష్ణుని రూపంలోని ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుపై గురువారం హైకోర్టు స్టే విధించింది. ఎన్టీఆర్ లేదా కృష్ణుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుంటే ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ ఎన్టీఆర్‌నే కృష్ణుడిగా చూప డం పై హైకోర్టులో 14 రిట్ పిటిషన్‌లు దాఖలయ్యా యి. ఈ మేరకు విచారణ చేపట్టిన హైకోర్టు స్టే విధిస్తూ తీర్పు వెలువరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వి గ్రహంఏర్పాటుచేయకూడదంటూ ఆదేశాలు జారీ చేసింది.

# 'బహుళ అంతస్తుల నిర్మాణం'పై విచారణ...

**కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 18 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. ల్యాండ్ కన్వర్షన్ కాకుండానే యధేచ్ఛగా నిర్మాణాలు జరుగుతున్నాయి. అయితే తాజాగా ఓ ప్రముఖ కంపెనీ నిర్మాణం చేపడుతున్న బహుళ అంతస్తుల విషయంపై 'వార్త' దినపత్రికలో గురువారం నాడు 'బడాబాబుల బహుళ అంతస్తులు' అనే కథనానికి అధికారులు స్పందించారు. వెంటనే విచారణకు ఆదేశించారు. కొత్తగూడెం ఆర్డీవో ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. అసలు ఏం జరుగుతోంది... సర్వే నంబర్లలో ఉన్న భూమికి రైతుబంధు వస్తుందా లేదా... ఎందుకు ఇస్తున్నారా... నిజానిజాలు నిగ్గు తేల్చి పూర్తి నివేదికను ఇవ్వాలని కొత్తగూడెం తహసీల్దార్‌ను ఆదేశించారు. అయితే అదే లెటర్‌ను సదరు తహసీల్దార్ సార్ వ్యవసాయ అధికారికి పంపించారు. మరింత సమాచారం ఇవ్వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. సదరు భూమి వ్యవసాయ భూమి కోనేరు నాగేశ్వరరావు పేరున ఉంది. ఎప్పుడో కన్వర్షన్ చేసి తీసుకున్నారు. 3.17 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్ కింద మారుస్తారు.-ాటి సర్వే నంబర్లు 169 (1.29 ఎకరాలు), 174లో (0.14 గుంటలు), 176లో (0.15 గుంటలు), 177లో (0.39 గుంటలు), సర్వే నంబర్లలో మొత్తం 3 ఎకరాల 17 గుంటల్లో నాళా పర్పస్ కోసం కొంత తీసి మిగతాది ఇవ్వాలి. అదేం చేయకుండా ఇచ్చేశారు. కన్వర్షన్ అయిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయాలి. అయినా 2018 నుంచి ఇప్పటి వరకు రైతుబంధు పడుతోంది. 2018 నుంచి ఈ రోజు వరకు పడిన రైతుబంధు నగదును మొత్తం నగదును వాపస్ చేయక తప్పదని అధికారులు తెలుపుతున్నారు. ఈ భూమిలోనే కన్‌స్ట్రక్షన్ చేశారు. అనుమతులు సక్రమంగా ఉన్నాయా లేదా అని చూడాలని తహసీల్దార్ విచారణ కోసం వ్యవసాయ అధికారికి పెట్టారు. ఈ లెటర్‌ను ఆర్డీవోకు పంపిస్తారు. పూర్తి విచారణ చేసిన వివరాలను నివేదిక రూపంలో ఇచ్చిన తర్వాత యాక్షన్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**- నిర్మాణాలు చేపట్టిన భూములకు రైతుబంధు ఎలా ఇస్తారు...**

ప్రస్తుతం ల్యాండ్ కన్వర్షన్ అయిందని చెప్తున్న వ్యవసాయ భూమిలో దర్జాగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే సదరు భూమికి సంబంధించిన రికార్డులన్నీ వ్యవసాయ భూమిగానే ఉంది. దీంతో సదరు భూమికి రైతుబంధు వస్తూనే ఉంది. కన్వర్షన్ అయిన భూమికి రైతు బంధు ఎలా ఇస్తారు.. చాలా మంది అర్హులైన రైతులకు రైతుబంధు రాక ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం అసలు ఎలాంటి ఆధారాలు పరిశీలించకుండానే రైతుబంధును ఎలా ఇస్తారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. రైతుబంధు పడుతున్న విషయం ఆన్‌లైన్‌లో చూపిస్తుంటే అధికారులు ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ భూమి అని రైతుబంధు వచ్చినప్పుడు వెంటనే అధికారులు రంగంలోకి దిగి ఆ ఆధారాలతో ఎందుకు నిర్మాణాలు ఆపడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అంటే డబ్బులుంటే వారికి చట్టాలు వర్తించవా... డబ్బులు పడేస్తే అధికారులు మారు మాట్లాడకుండా మౌనం వహిస్తారా అంటూ ప్రజలు పలురకాలుగా అధికారుల తీరును ఎండగడుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతుబంధు కార్యక్రమం ఇలాంటి అధికారుల వల్ల నిర్వీర్యం అవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- బహుళ నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా...?**

అయితే ప్రస్తుతం జరుగుతున్న బహుల అంతస్తుల నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాలు బహిర్గతం కావాల్సి ఉంది. దర్జాగా అపార్ట్‌మెంట్‌లు కట్టేసుకొని విక్రయించుకుందామని అనుకుంటున్న వారు నిజంగా అనుమతులు పొందారా లేదా అధికారులకు ముడుపులు ఇచ్చేసి నిర్మాణాలు చేసుకుంటున్నారా అనే విషయాలు బయట పడాల్సి ఉంది. అయితే విచారణ పూర్తి అయిన తర్వాత నివేదికలో పొందుపర్చిన అంశాలను బట్టి నిర్మాణాలు చేపట్టడం లేదా ఆపివేయడం అనే విషయాలు బయటపడే వకాశం ఉన్నట్లు పలువురు చెప్తున్నారు. ఏది ఏమైనా 'వార్త' పత్రిక నిజాలను బహిర్గతం చేయడంలో, అన్యాయాలను వెలికితీసి ప్రజలకు మేలు చేయడంలో, ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు తనవంతుగా కథనాలను ప్రచురిస్తుందని, వార్తా కథనాల వల్లే చాలా వరకు ఆక్రమణలు కూడా ఆగాయని ప్రజలు చెప్తున్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పంపిణీకి క్యాబినెట్ ఆమోదం

**ఖమ్మం, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామన్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తన మాట నిలుపుకున్నారు. ఇప్పటికే ఖమ్మం నగర జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు ఐదు ఎకరాల్లో జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేసింది. ఐదు ఎకరాలు స్థలం సరిపోదని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరిన స్థానిక ఎమ్మెల్యే,రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విజ్ఞప్తి మేరకు గురువారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమోదం తెలిపారు. ఇప్పటికే స్థలం గుర్తించామని, ప్రతి జర్నలిస్టుకూ 200 గజాలు ఇవ్వనున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో పనిచేసే జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామన్నారు.

# మండలంలో జలగం పర్యటన



యువసేన, జిల్లా నాయకులు ఎస్‌కె. కరిముల్ల, రావు హన్మంతరావు, చెలికాని నీలాద్రిబాబు, కోమటి ప్రసాద్, దొంతు మాధవరావు, కావటి శ్రీను, రాజబోయిన కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పెనుబల్లి రూరల్, మే 18, ప్రభాతవార్త: మండలంలోని టేకులపల్లి గ్రామంలో గోళ్ల గోపి కుమార్తె వివాహం ఇటీవల జరగగా, కొత్తగూడెం మా జీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఆయన స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం బయన్న గూడెంలోని పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. త్వరగా కోల్కోవాలని ఆకాక్షించారు. కుటుంబ సభ్యులకు తగు జాగ్రత్తలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలగం

## జేవీఆర్ సీహెచ్‌పీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డైరెక్టర్



సత్తుపల్లి, మే 18, ప్రభాతవార్త: సత్తుపల్లి మండలంలోని జలగం వెంగళరావు ఓపెన్‌కాస్టు, కిష్టారం ఓపెన్ కాస్టులలో ఉత్పత్తి చేస్తున్న బొగ్గును రైలు ద్వారా రవాణా చేయడానికి సమంతా కంపెనీచే నిర్మించిన సీహెచ్‌పీని సింగరేణి డైరెక్టర్, (ఇ అండ్ ఎం) డి. సత్యనారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో సీహెచ్‌పి ( కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ )ఇంజనీర్స్,ఫోర్ మెన్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి బ్రేక్ డౌన్ మేయింటినెన్స్ కాకుండా ప్రివెంట్యూ మెయింటెనెన్స్ చేయాలని డైరెక్టర్ సూచించారు. అలాగే కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సీహెచ్‌పి) బెల్టు ద్వారా వెళ్తున్న బొగ్గు చుట్టు పక్కల వారికి దుమ్మూదూలి రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఇంజనీర్లకు, ఫోర్ మెన్స్‌కు సూచించారు. అనంతరం సీహెచ్‌పికి సంబంధించిన మెయింటెనెన్స్ రికార్డులను పరిశీలించారు. ఈ సమావేశంల ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, సీహెచ్‌పి కోల్ హ్యాండ్లింగ్‌ప్లాంట్ ఇంచార్జి కె. సోమశేఖర్ పాల్గొన్నారు.

## భారతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి



కామేపల్లి, మే 18 ప్రభాతవార్త: మండలం పొన్నెకల్లు గ్రామంలో ఇటీవల మృతి చెందిన హనుమంచినేని భారతమ్మ దశదినకర్మలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాథ్‌రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకటనర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల వసంతరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు వల్లభనేని అశోక్ ,మాలోత్ బావుసింగ్, చెరుకుమల్ల వెంకయ్య పాల్గొన్నారు.

## వైస్‌ఎంపిపి కుటుంబానికి పరామర్శ

కురవి, మే18, ప్రభాతవార్త: ఇటీవల కురవి వైస్ ఎంపిపి దొంగలి నర్సయ్య తల్లి దొంగలి కనకమ్మ మరణించగా గురువారం జర్నలిస్టులు ఆమె చిత్రపటానికి నివాలులు అర్పించారు. వైస్‌ఎంపిపి నర్సయ్యను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెనుగొండ నాగేందర్, శంకర్రావు, సత్యనారాయణ, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెదవాఖాన నిధులు గోల్‌మాల్

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: ప్రజల ఆరోగ్యం కోసం కోట్లాది రూపాయలు కేంద్రప్రభుత్వం ఆయుశ్మాన్ భారత్ పథకం ద్వారా ప్రతి గ్రామంలో పల్లెదవాఖానలను నిర్మాణం చేపట్టారు. అయితే నిర్మాణం పూర్తి అయిన పల్లె ధవాఖానలకు రంగులు, ధవాఖాన పేర్లు వ్రాయడం కోసం ఆ నిధులను కొంతమంది వైద్యులు తక్కువ ఖర్చుకు ఎక్కువ బిల్లులు నమోదు చేశారనే ఆరోపణలు వైద్యశాఖలోనే కొంతమంది అధికారులు, సిబ్బంది చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ మండలంలోని సుమారు 18పల్లె ధవాఖానలు మంజూరు కాగా అందులో కంబాలపల్లి ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రం పరిధిలోనే 6పల్లె ధవాఖానలు మంజూరు కాగా అందులో మూడు పూర్తిఅయినట్లు వైద్యాధికారుల ద్వారా అందిన సమాచారం. అలాగే మల్యాల ప్రాథమిక వైద్యఆరోగ్యకేంద్రం పరిధిలో 7మంజూరు కాగా అందులో 5పూర్తి కాగా రెండు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. అయితే పల్లె ధవాఖానకు బోర్డులు పెయింటర్‌తో వ్రాయించే సమయంలో సుమారు 10వేలు ఖర్చు కావాల్సి ఉండగా అందుకు 15వేల బిల్లు అయినట్లు ఆ రకంగా నిధులను తక్కువ పనికి ఎక్కువ బిల్లులు చేసి దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అయితే సంబంధిత శాఖ అధికారులతో పాటు జిల్లా ఉన్నతాధికారులు పల్లె ధవాఖానలకు కేంద్రప్రభుత్వం ఆయుశ్మాన్ భారత్ పథకం ద్వారా మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం అయ్యాయా కాలేదా అనే దానిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తే అసలు విషయం వెలుగులోకి వస్తుందని వైద్యసిబ్బంది, ప్రజలు చర్చించుకుంటున్నారు.

**చేసిన పనులకు బిల్లులు మంజూరు కాలేదు: -ఉప జిల్లా వైద్యాధికారి అంబాల అంబరీష**

పల్లె ధవాఖానలకు ఏర్పాటు చేసే బోర్డులకు సంబందించిన బిల్లులు కేంద్రం ప్రభుత్వం నుండి మంజూరు కాలేదు. కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పల్లెదవాఖాన నిధులల్లో ఎలాంటి అవకతవకలు జరుగలేదు.


## రైతులకు నష్టపరిహారం అందించాలి:బలరాంనాయక్



మహబూబాబాద్, మే18, ప్రభాతవార్త: వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తోట వెంకన్న ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ధాన్యం, మక్కల కొనుగోళ్ల వేగవంతం చేసేలా అధికారులకు ఆదేశాలు జారిచేయాలన్నారు. ధాన్యాన్ని మిల్లర్లు బి గ్రేడు ధాన్యంగా తీసుకుంటున్నారన్నారు. దీంతో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని మిల్లర్ల తీరుతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనిపై వెంటనే స్పందించి మిల్లర్లకు ఆదేశాలు జారిచేయాలన్నారు. మిల్లర్లు తరుగు పేరుతో లారికి 2క్వింటాళ్ల తూకమును తగ్గిస్తున్నారన్నారు. సకాలంలో తూకం వేసిన ధాన్యాన్ని మిల్లర్లు అన్‌లోడ్ చేయకపోవడంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇప్పటివరకు రైతుకు రుణమాఫి కాకపోవడంతో నూతన పంట రుణం తీసుకోవడంలో సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ విలీన గ్రామాలలో నీటి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారివెంట మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, మేకల వీరన్నయాదవ్, రియాజ్ అన్సారి, అంబాల శివకుమార్, బయ్యారం పిఏసిఎస్ డైరెక్టర్ సీతారాంరెడ్డి, టిపిసిసి ఎస్సి సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ల ప్రణయ్, అరుణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



టేకులపల్లి, ప్రభాతవార్త : టేకులపల్లి మండలం తావుర్యాతండా పంచాయతీ స్టేషన్ తడికలపూడి గ్రామంలో ఓ వ్యక్తి గురువారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి.. స్టేషన్ తడికలపూడికి చెందిన నూనావత్ శంకర్ ఒంటినిండా గాయాలతో మృతి చెందడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. శంకర్ సొంత గ్రామం మండలంలోని బద్దుతండా. గత 20 ఏళ్ల క్రితం అత్తవారు గ్రామమైన స్టేషన్ తడికలపూడికి వచ్చి స్థిరపడ్డారు. శంకర్ మృతి చెందడంతో ముందుగా వడదెబ్బకు మృతి చెందాడని పుకారు లేపారు. అనంతరం ఆయన శరీరంపై గాయాలు కనిపించడంతో పలు అనుమానాలకు తావిచ్చింది. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారు. ఒక భూమి విషయంలో కొలతలకు వెళ్లి వచ్చి మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తుందని గ్రామస్తులు అంటున్నారు. మృతి చెందిన సమయంలో పొలంలోనే పడి ఉన్నారని, కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు ఇంకా సమాచారం అందలేదని తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అదుపు తప్పి చేతిలో గొడ్డలితో వ్యక్తి మృతి



టేకులపల్లి, ప్రభాతవార్త : మండలంలోని బిల్లుడుతండాలో చేతిలో ఉన్న గొడ్డలి కర్ర తగిలి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది.కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బిల్లుడుతండాకు చెందిన అజ్మీర లాలు (38) తమ చేలో ఉన్న చెత్తను శుభ్రం చేయుటకు ఇంటి నుండి ఉదయం వెళ్లారని రేగి కంపను నరుకుతుండగా ప్రమాదవ శాత్తూ గొడ్డలి కర్ర ఆయుపట్టున తగిలింది. గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం కొత్తగూడెం వైద్యశాలకు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు రోదిస్తూ తెలిపారు. మృతునికి భార్య మిరాలితో పాటు ఇద్దరు కుమారు కలరు.

## రైలు క్రిందపడి గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం



మధిర, మే 18, ప్రభాతవార్త: రైలు క్రిందపడి గుర్తు తెలియని వ్యక్తి ఒకరు దుర్మరణం చెందిన సంఘటన మధిర రైల్వే స్టేషన్ శివారులో గురువారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి మధిర రైల్వే స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. గురువారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తి కి.మీ నెం. 528/4-2 మధ్య సిఎస్ఐ చర్చి వెనుక రైలు పట్టాలపై దిగువకు వెళ్ళు గుర్తు తెలియని రైలు క్రిందపడి మృతిచెందాడు. సంఘటనా స్థలంలో మృతునికి సంబంధించి ఎటువంటి ఆధారాలు ఆచూకీ లభ్యం కాలేదని, పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించినట్లు ఆయన తెలిపారు. మృతుడికి సంబంధించిన ఆచూకీ లేదా మృతుని గుర్తించిన వారు ఎవరైనా 9963641484 నంబర్‌ను సంప్రదించాలని హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ కోరారు.

## న్యూసెన్స్ వెబ్ సిరీస్‌ను నిలిపివేయండి



పెనుబల్లి రూరల్, మే 18, ప్రభాతవార్త: న్యూసెన్స్ వెబ్ సిరీస్‌ను నిలిపివేయాలని పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టులు గురువారం ఫిర్యాదు చేశారు. గత వారం ఆహా ఓటీపీలో రిలీజైన న్యూసెన్స్ అనే తెలుగు వెబ్ సైట్‌లో జర్నలిస్టులను కించపరిచే విధంగా దృశ్యాలను చిత్రీకరించారని, జర్నలిస్టులు షెటిల్‌మెంట్‌లు, దందాలు చేస్తుంటారని అసభ్యకరంగా చూయించడం పై మండలం జర్నలిస్టులు వీఎం బంజర పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సూరజ్, రూరల్ సీఐకు ఫిర్యాదు చేశారు.




# మానుగట్ట గిరిజనులకు తునికాకు డబ్బులు చెల్లించాలి

-సీపీఐ(ఎం.ఎల్)ప్రజాపంద

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు వలస గొత్తికోయ గ్రామమైన మానుగట్ట గ్రామానికి చెందిన గిరిజన ప్రజలకు 2022 సంవత్సరంలో సేకరించిన తునికాకు డబ్బులు తునికాకు కార్మికులకు అందలేదని అట్టి తునికాకు డబ్బులను ఆ గ్రామ గిరిజన ప్రజలకు వెంటనే చెల్లించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని జిన్నెలగూడెం గ్రామంలో ఉన్న తునికాకు కళ్ళెంను ఆ పార్టీ నాయకులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సాయన్న మాట్లాడుతూ .. మానుగట్టు గిరిజనులకు 2022వ సంవత్సరంలో సేకరించిన తునికాకు డబ్బులు సుమారు రూ.1.5లక్షలు



వారికి అందలేదని ఆయన అన్నారు. అలాగే తునికాకు కళ్ళాల్లో పనిచేస్తున్న గిరిదవార్‌లకు, కళ్ళెదార్‌లకు కమీషన్ పెంచాలని కట్ట తిప్పుడు, జట్కాలు వేసే కార్మికులకు వేతనాలు పెంచాలని కళ్ళెంలోనే డబ్బులు పంపకాలు చేయాలని, 2016 నుండి రావాల్సిన బోనస్ డబ్బులు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తునికాకు కళ్ళెంలోనే కట్టలను నిలుపుదల చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాపంద నాయకులు, తునికాకు కార్మికులు, తదితరులు ఉన్నారు.

## ఓబీసీ ఆత్మీయ సమ్మేళనానికి బయలుదేరిన బూర్గంపహాడ్ బిజేపీ శ్రేణులు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



గురువారం హైద్రాబాద్‌లో జరిగే ఓబీసీ ఆత్మీయ సమ్మేళనానికి బూర్గంపహాడ్ మండలం నుండి హైద్రాబాద్‌కు బిజేపీ శ్రేణులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజేపీ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశగాని శ్రీనివాస్‌గౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు శాసనాల రామయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు వెలిశెట్టి రామారావు, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా వెంకటేశ్వరరావు, చింతూరి రమేష్, వీరన్నబాబు, తదితర ఓబీసీ బీజేపీ నాయకులు, హైద్రాబాద్ ఓబీసీ సమ్మేళనానికి బయలుదేరి వెళ్ళారు.

## సాకేతపురం ఆంజనేయస్వామిని దర్శించుకున్న సాధుపంతులు

సారపాక, ప్రభాతవార్త :



ఇటీవల సత్పురుషులు, సాధుసంతులు, గంగోత్రి నుండి సాష్టాంగ ప్రణామం చేసుకుంటూ రామేశ్వరంకు వెళ్ళాలని లోక కళ్యాణార్ధం నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల వారు భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా సాకేతపురం ఆంజనేయస్వామి సేవా సమితి సభ్యుఉలు వారికి అతిధ్యం ఇచ్చే 30 కేజీల గోధుమపిండిఇన, వారికి ఆహారం కొరకు ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.వీ.సుబ్రహ్మణం, కమల్‌సాహూ, రామారావు, కిలారు రమేష్, సురేష్‌బాబు, రాంప్రసాద్, రాము తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు బీఆర్ఎస్ పార్టీ వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూరిళ్ళు దగ్ధమై సర్వం కోల్పోయిన మురికిపూడి వీర్రాజు కుటుంబానికి దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ అండగా నిలిచింది. ఆ పార్టీ అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి ఆదేశానుసారం ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, వంటపాత్రలు, దుప్పట్లను గురువారం అందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్ధిక సహాయాన్ని త్వరిత గతిన అందేలా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆ పార్టీ నాయకులు ఎం.డీ.జానిపాషా, జుంజురి జైసింహా, కెల్లా శేఖర్, జీలకర గంగరాజు, జంగిటి రాము, కాకర్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐటిఐలో ప్రవేశానికి ధరఖాస్తుల ఆహ్వానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో 2023 -2024 విద్యాసంవత్సరమునకు గాను ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ ఆశ్రమ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ ఎల్.లక్ష్మణ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఈ ధరఖాస్తులకై ఈ నెల 17వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు ఉందని తెలియజేశారు. ఆర్ఐటీఐ కృష్ణసాగర్‌లో ఎలక్ట్రీషియన్ ఫిట్టర్, ఇన్స్ట్రుమెంట్ మెకానిక్, మెకానిక్ మోటార్ వెహికల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, కోప, ట్రేడ్‌లలో ప్రవేశం ఉంటుందని తెలిపారు. అభ్యర్ధులు ఐటిఐ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్సైట్ నందు ధృవీకరణ పత్రాలు అప్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. అభ్యర్ధులు 10వ తరగతి పాసై, 01.08.2023 నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలని తెలియజేశారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఏఎస్పీ వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని పెద్దకమలాపురం గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంబవించి రెండు పూరిళ్ళు దగ్ధమయ్యాయి. సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం పరామర్శించి బాధిత కుటుంబాలైన కంగాల నాగరాజు, కంగాల మారయ్యలను పరామర్శించి కేవీ ఫౌండేషన్ అందించిన ఆర్ధిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి రూ.3వేల చొప్పున బాధితులకు అందించారు. అలాగే నిత్యావసర వస్తువులను బాధితులకు అందించి అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలు, అగ్నిబాధిత కుటుంబాలకు వారు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు, జిల్లా అధ్యక్షుడు తెల్లం నర్సింహారావు, ఏటిప రాష్ట్ర కల్లూరి జయబాబు, కుర్సం రవి, కంగాల రాంబాబు, కంగాల నాగేశ్వరరావు, కంగాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయిబాబా మందిరంలో గురువారం సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా మందిరంలో బాబా వారికి సుప్రభాత సేవ, కాగడ హారతి, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు బాబా వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు వీటీవీ రమణారావు, కమిటీ సభ్యులు కెల్లా శేఖర్, బైరెడ్డి జయవెంకటరమణ, బైరెడ్డి సీతారామారావు, తదితరులున్నారు.

## భద్రాద్రి రామయ్యకు భారీగా విరాళాలు


భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి గురువారం భక్తులు భారీగా విరాళాలు సమర్పించారు. హైద్రాబాద్‌కు చెందిన కుందూరు ఇంద్రసేనారెడ్డి, పంకజ దంపతులు దేవస్థానం ఆద్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి రూ.1 లక్ష, గోశాలకు రూ.1లక్ష మొత్తం రూ. లక్షలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు.గురువారం శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్ధప్రసాదాలు వితరణ గావించారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణ ంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే సహించేది లేదు



మరిపెడ, మే18, ప్రభాతవార్త

ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జాచేస్తే సహించేది లేదని అట్టివారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. మడలంలోని తాళ్లఊకళ్ల గ్రామంలోని మైసమ్మచెరువును కొంతమంది మట్టిపోసి ఫెన్సింగ్ చేసి రియల్ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేయగా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలోని మైసమ్మ చెరువు సర్వే నెంబర్ 64లో 24ఎకరాల భూమి ఉండాలన్నారు. చెరువు ఆక్రమణకు గురికావడం వాస్తవమే అన్నారు. కొంతమంది ప్రైవేట్ వ్యక్తులకు పట్టాలు ఉన్నప్పటికీ వ్యవసాయం చేసుకోవాలి తప్పా వ్యాపారాలకు వాడుకోవడం నేరమన్నారు. గ్రామస్థుల కోరిక మేరకు చెరువు పారకం ఎంతమేరకు ఎందో నికరంగా తేల్చి హద్దులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో ఇరిగేషన్ అధికారులు సంజీవ, నరేందర్, గ్రామ ప్రజలు శ్రీనివాస్, మల్లయ్య, నగేష్, ఉపేందర్, సురేష్, శ్రీను, రవి, కిరణ్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలి



మరిపెడ, మే18, ప్రభాతవార్త

ప్రభుత్వ అధికారులు అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీరాజ్ స్పెషల్ ఎఈ ఆర్.సుగుణాకర్ బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ డిపివో ధన్‌సింగ్, మాజి ఎంపిటిసి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడాకారుల ఎంపిక

మహబూబాబాద్, మే18, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సినియర్ స్త్రీ,పురుషుల అథ్లెటిక్స్ చాంపియన్ పోటీలకు క్రీడాకారులను ఈ నెల 21న జిల్లాకేంద్రంలోని ఎన్‌టిఆర్ స్టేడియంలో ఉదయం 8గంటలకు ఎంపిక చేయనున్నట్లు మహబూబాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ బాస నాగమణి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25,26తేదీల్లో ఖమ్మం పటేల్ స్టేడియంలో జరుగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులందరు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఎన్ఎంఎంఎస్ ఉపకారవేతనానికి ఎంపికైన బ్రాహ్మణపల్లి హైస్కూల్ విద్యార్థిని

బోనకల్ ప్రభాతవార్త:



ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభగల విద్యార్థులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయి ఉపకార వేతనమైన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌నకు బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన గుడిద ఉమశ్రీ ఎంపికయ్యా రని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగ్గల రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.12వేల చొప్పున 4 సంవత్సరాల పాటు ఉపకార వేతనం రూ.48వేలు అందుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని పాఠశాల సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ప్రధానోపధ్యాయులు గుగులోతు రామకృష్ణ, ఎస్ఎంసి చైర్ పర్సన్ మడుపల్లి రమేష్, సర్పంచ్ జెర్రిపోతుల రవీందర్, ఉపసర్పంచ్ పారుపల్లి కరుణ, ఎంపీటీసీ సునీత, గ్రామ పెద్దలు అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



బోనకల్ ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, మండలంలోని పెద్ద బీరవల్లి సహకార సంఘం అధ్యకులు చింతలచెర్వు కోటేశ్వరరావుతో కలిసి మొక్క జొన్న కొనుగోలు



కేంద్రాన్ని ప్రారంభించారు. అదేవిధంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సిఫారసుతో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు చొరవతో మంజూరైన రూ.5,55,500 విలువ చేసే 16 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం బ్రాహ్మణపల్లి సహకార సంఘం పరిధిలో అధ్యకులు ఏనుగు నాగేశ్వరరావుతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జునరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బంధం శ్రీనివాసరావు, మండల రైతు కన్వీనర్ వేమూరు ప్రసాద్, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు హాజరైయ్యారు.




## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

మధిర, మే 18, ప్రభాతవార్త



మధిర మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలో సుమారు రెండు వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న పంటను సాగుచేశారని, అలాగే రొంపిమళ్ళ, మల్లారం, జాలిముడి, సిరిపురం గ్రామాలలో రెండవ పంటగా మొక్కజొన్న సాగుచేయగా ప్రకృతి విపత్తు వలన పంట నష్టం వాటిల్లి రైతులు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని, తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు సడలించాలి



మధిర, మే 18, ప్రభాతవార్త

మధిర పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నిబంధనలను సడలించాలని కోరుతూ గురువారం వ్యాపారులు ఎస్సై సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల మధిర సీఐ ఆదేశాల మేరకు అంబేద్కర్ సెంటర్, రాయపట్నం సెటర్ ప్రధాన వీధి ప్రాంతాలపై వన్ వే ఏర్పాటు చేయటం ద్వారా తమ వ్యాపారాలకు నష్టం వాటిల్లుతుందని పలువురు వ్యాపారులు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి, చర్యలు చేపడతామని ఎస్సై సతీష్‌కుమార్ వ్యాపారస్తులకు తెలిపారు

## సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

నడిగూడెం మే 18 ప్రభాతవార్త

ఈనెల 19న కోదాడలో జరిగే శాసనసభ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మండలంలోని బృందావనపురం, కర్విరాల, నడిగూడెం, సిరిపురం తదితర గ్రామాలలో కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు బూతు రెరి వెంకటరెడ్డి, ప్రధాన కార్య దర్శి ఏపూరి సుధీర్ మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు నాగరాజు, రేపాల పురుషోత్తం, భిక్షపతి, సతీష్, వీరయ్య, సోమయ్య, ఉపేందర్, పుల్లయ్య య్, నీ లిమాగాంధీ, నర్సిరెడ్డి, గురునాథం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అనుమతులు సత్వరమే పొందాలి

### -జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మే18, ప్రభాతవార్త

ఏజెన్సి ప్రాంత మండలాలైన కొత్తగూడ, గంగారం మండలాల్లో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు అటవీ అనుమతులు తక్షణమే పొందాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. గురువారం ఐడిఒసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్లు,భవనాల శాఖ ఆధ్వర్యంలో గుంజేడు నుండి దుబ్బగూడ, భూపతిపేట నుండి కొత్తగూడ, కొత్తగూడ నుండి పాకాల రోడ్ల అనుమతులు పొందాలన్నారు. పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో 6రోడ్లకు ప్రతిపాదనలు అందజేయా లన్నారు. ఐటిడిఏ ద్వారా 3రోడ్లకు అనుమతులు పొందాలన్నారు. మత్స్యశాఖ ద్వారా చేపట్టనున్న పాండ్స్ నిర్మాణాలకు తీర్మానం పొందిన తర్వాతనే అనుమతి తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్, ఆర్డివో కొమురయ్య, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బంచరాయితండ గ్రామ అవినీతిపై విచారణ చేపట్టాలి

కురవి, మే18, ప్రభాతవార్త

మండలంలోని బంచరాయితండా గ్రామపంచాయతీలో అవినీతికి పాల్పడుతున్న సర్పంచ్ శరత్‌పై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆనోత్ దేవేందర్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం సంబంధిత వినతిపత్రాన్ని ఎంపిడివో సరస్వతికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో రోడ్లు, సైడ్‌డ్రైనేజి, స్మశానవాటిక రోడ్లు, విద్యుత్‌సౌకర్యం తదితర పనుల్లో నాణ్యత



లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూడో వార్డులో సిసిరోడ్డు మధ్యలో కరెంటు స్థంభం ఉన్నా పట్టించుకోకుండా పై నుండి రోడ్డు వేయించడం సిగ్గుచేటన్నారు. గ్రామ ప్రజలు ఇప్పటిదాకా తాగునీటి సౌకర్యానికి నోచుకోలేదన్నారు. మల్టీపర్పస్ వర్కర్లతో సంతకాలు చేయించి గ్రామసభలు పెట్టినట్లుగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడని మండి పడ్డారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను తన సొంత పనులకు వాడుకుంటున్నాడని ఆరోపించారు. పంచాయతీ పరిధిలో ఉన్న విద్యుత్ స్థంభాలపై వీదిలైట్లు గత సంవత్సరం నుండి కరువయ్యాయని ఆరోపించారు.




# మున్సిపాలిటీ అత్యవసర సర్వసభ్య సమావేశం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 18 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో ఈ నెల 19 నుంచి 27వ తేదీ వరకు 8 రోజుల పాటు పారిశుధ్యంపై స్పెషల్‌డ్రైవ్ నిర్వహించేందుకు నాలుగు పనులకు అయ్యే ఖర్చు రూ.20 లక్షలకు పరిపాలనా ఆమోదం మంజూరు చేయడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ నిర్వహించేందుకు





వర్కర్లను ఎంగేజ్ చేయడానికి రూ.5 లక్షలు, పారిశుధ్య పనుల కోసం జేసీబీలను ఎంగేజ్ కోసం రూ.5 లక్షలు, ట్రాక్టర్లు, డోజర్లను ఏర్పాటు చేయడం కోసం రూ.5 లక్షలు, శానిటేషన్ పనుల కోసం రూ.5 లక్షలుగా విభజించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కమిషనర్ రఘు, మేనేజర్ సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్‌ను కలిసిన భాజపా నాయకులు

*కొత్తగూడెం టౌన్, మే 18 - ప్రభాతవార్త:*



జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ తమిళిసై భాజప నాయకులు స్థానిక సింగరేణి గెస్ట్ హౌస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్‌కుమార్ ఆధ్వర్యంలో పలువురు గవర్నర్‌ను కలిసి పలు సమస్యలను విన్నవించారు సమస్యలను పరిష్కరించే దృష్టిలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో లక్ష్మణ్ అగర్వాల్, ఫైడిపాటి రవీందర్, జోగు ప్రదీప్, రంజిత్ కుమార్, నోముల రమేష్‌లు పాల్గొన్నారు.

## ఏరియా పర్సనల్ విభాగాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డైరెక్టర్ (పా)



*కొత్తగూడెం, మే 18 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో పర్సనల్ విభాగాన్ని డైరెక్టర్ (పా) బలరాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ఇన్‌వాలిడేషన్, హౌసన బిల్డింగ్ లోన్ ఇంట్రెస్ట్ రీయంబర్స్‌మెంట్, సీఎంపీఎఫ్, పెండింగ్ గ్రాట్యుటీ, పెండింగ్ డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ క్లెయిమ్స్, క్వార్టర్స్, బదిలీ ప్రక్రియలను, ప్రమోషన్లు, డిప్యుటేషన్, కోర్టు కేసుల గురించి పర్సనల్ డిపార్ట్‌మెంట్‌లోని సంబంధిత అధికారులను, ప్రతీ ఒక్క క్లర్కులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ రిజిష్టర్లను తనిఖీ చేశారు. అధికారులను, క్లర్కులను ఉద్దేశించి పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన పనులను త్వరితగతిన నిర్వహించాలని, పెండింగ్‌లేని విధంగా కృషి చేసి కార్మికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సకాలంలో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జీఎం పర్సనల్ కే.బసవయ్య, పర్సనల్ మేనేజర్, డి.కిరణ్‌బాబు, సీనియర్ పీవో ఎం.మురళి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎడ్‌సెట్ పరీక్ష

*సుజాతనగర్, మే 18 - ప్రభాతవార్త:*

మండలంలోని వేపలగడ్డలో ఉన్న అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కాలేజీలో బీఈడీ ఎంట్రెన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం పూట పరీక్షకు 125 మందికి గాను 108 మంది హాజరు కాగా 17 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 125 మందికి గాను 115 మంది హాజరు కాగా 10 మంది గైర్హాజరయ్యారు. సాయంత్రం పరీక్షకు 125 మందికి గాను 114 మంది హాజరు కాగా 11 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 375 మందికి గాను 337 మంది హాజరుకాగా 38 మంది హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా కళాశాల యాజమాన్యం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ, డైరెక్టర్ నరసింహారావులు ఏర్పాట్లు చేశారు. ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నర్సరీలను సందర్శించిన జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ

**కాటారం, మే 18, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని నర్సరీలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ సీఈఓ ఎల్.విజయలక్ష్మి గురువారం సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సూచనలు చేస్తూ మొక్కలకు గ్రేడింగ్ చేయడం, రెండూ పూటల మొక్కలకు నీరు పట్టడం, కలుపు మొక్కలను తొలగించడం, షెడ్‌నెట్ సరిగ్గా ఉండేలా చూసుకోవడం చేస్తూ వందశాతం మొక్కలు బ్రతికేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి, క్షేత్ర సహాయకునికి సూచించారు. తదుపరి మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య జడ్పీ సీఈఓ విజయలక్ష్మిని పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, చిద్నేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, యంపిడిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ సభలో అభివృద్ధి పనులపై తీర్మానం



**కాటారం, మే 18, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని రైతు వేదికలో గురువారం సర్పంచ్ తోట రాధమ్మ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఇట్టి గ్రామ సభలో పలు అభివృద్ధి పనులపై తీర్మాణం చేసినట్లు వెల్లడించారు. గ్రామ సభలో ఇంటిగ్రేడ్ మార్కెట్ కోసం రూ.5లక్షలు గ్రామ పంచాయతీ నుండి, టెండర్‌ల నుండి నిధులతో ఏర్పాటు చేయడం కోసం తీర్మాణించినట్లు తెలిపారు. కాటారం పోచమ్మ గుడి వద్దకు రోడ్డు కోసం ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. మంత్రి వాడ, గొల్లవాడలలో డ్రైనేజీలు, కాటారం హనుమాన్ గుడి నుండి పిఏసిఎస్ వరకు డ్రైనేజీ, దుబ్బగూడెం డ్రైనేజీ, ఎంపిపి నిధుల నుండి గంట గూడెంకు బోర్‌ను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపపి సమ్మయ్య హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా ఇతరత్రా అభివృద్ధి పనులు, పంచాయతీ పరిధిలో వివిధ సమస్యలపై చర్చించుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఎంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి-రమేష్, వార్డు సభ్యులు కొట్టె శ్రీహరి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, గంట శ్రావణ్, గౌరమ్మ, మంత్రి శ్రీజ, శిరీష, జక్కు స్వరూప, పసుల కమలక్క తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**మల్హర్‌రావు, మే 18, ప్రభాతవార్త**

మండలంలోని మల్లారం, వల్లెంకుంట గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య ప్రణాళికలో భాగంగా స్థానిక సర్పంచ్‌లు గోనె పద్మ-శ్రీనివాస రావు, శనిగరం రమేష్‌ల ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సైడ్ డ్రైనేజీ, మురుగు కాల్వలు, ప్రభుత్వ భవనాల ఆవరణలో శ్రమదాన కార్యక్రమంలో భాగంగా శుభ్రం చేయించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కర్ణంటి నరేష్, రాజు, వార్డు సభ్యులు లింగన్నపేట శ్రీధర్, రాజన్న, రవీందర్, మధు, ప్రజలు పాల్గొన్నారు.



# ఆటోకి టాప్ నంబర్ తప్పనిసరి

- ఎస్పై విజయలక్ష్మీ

*చండ్రుగొండ, మే 18 - ప్రభాతవార్త:*

మండలంలోని ఆటోలు నడుపుతున్న ఆటో యజమానులకు తమ ఆటోలకు టాప్ నంబర్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎస్సై విజయలక్ష్మీ ఆదేశాలతో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట ఆటోవాలా కోలాహలంగా మారింది. ఎస్సై తెలిపిన వివరాలిలా ఉన్నాయి... మండలంఒలని మూడు ఆటో అడ్డాలగాను వందల సంఖ్యలో ఆటోలు ప్రయాణీకులను వారికి గమ్యస్థానాలకు తరలిస్తున్న ఆటోలకు తప్పనిసరిగా టాప్ నంబర్ నమోదు చేసుకోవాలని ఎస్సై విజయలక్ష్మీ తెలపడంతో గురువారం మండలంలోని జూలూరుపాడు, కొత్తగూడెం, వీయం బంజర అడ్డాల ఆటో వాలా అందరూ ఆటోలన్నీ స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి తమ ఆటోలకు పోలీసుల ఆదేశాల మేరకు టాప్ నంబర్లు వేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... గంతలో కొందరు ఆటో యజమానులు తమ ఆటోలకు టాప్ నంబర్లు వేయించుకోవడం జరిగిందని, ఈ మధ్య కాలంలో ఆటోలో వివరీతంగా పెరిగినందున మరో 20 రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్నాయని. ఆటో డ్రైవర్లు ఆటో యజమానులందరూ ఆటోకి సంబంధించిన పత్రాలన్నీ తమ వద్ద ఉంచుకోవాలని, అలాగే డ్రైవర్ సీట్ వెనుక భాగంలో ఆటో నంబర్, అడ్డా, యజమాని ఫోన్ నంబర్ ప్రయాణీకులకు కనపడే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అలా చేయని ఆటోలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతీ ఆటోకు టాప్ నంబర్‌తో పాటు ఓనర్ ఫోన్ నంబర్ అడ్డా పేరు ముద్రించడం వల్ల ప్రయాణీకులు ఇబ్బందులకు గురైతే ఆటో టాప్ నంబర్ తెలిపితే అలాంటి ఆటోని నిమిషాల వ్యవధిలోనే గుర్తించడం వీలుంటుందని అన్నారు. మండలంలో తిరుగుతున్న ఆటోలు అన్నింటికీ టాప్ నంబర్ వేయించుకోవాలని సూచించారు.






## అకాల వర్షానికి రైతన్న పరేషాన్

- చేతికొచ్చిన పంట నష్టపోకుండా ధాన్యాన్ని కాపాడే ప్రయత్నం

- అకాల వర్షానికి చెట్టు, పంచాయతీ ప్రహరీగోడ నేలమట్టం

*చుంచుపల్లి, మే 18 - ప్రభాతవార్త:*



ఉదయం నుంచి భానుడి ప్రతాపంతో 48 డిగ్రీల ఉష్ణోగ్రత ప్రజలు బెంబేలెత్తుతున్నారు. బయటికి రావడానికి ప్రజలు భయపడే ఎండలు ఉన్నాయి. ఉక్కపోతతో అల్లాడుతున్న సమయంలో ఒక్కసారిగా ఆకాశంలో పెనుమార్పు చోటు చేసుకొని ఆకాశం మేఘావృతమై గంటసేపు వందగండ్ల వానతో బీబత్సం సృష్టించింది. ఈ అనూహ్యామైన మార్పును గమనించే లోపు మండలంలోని పెనగడప పంచాయతీ పరిసర ప్రాంతంలో ఉన్న రైతులు ఆందోళనలో చేతికొచ్చిన పంట వర్షపు నీటిలో తడిసి ముద్దవకుండా కాపాడుకునే ప్రయత్నాలతో బస్తాల్లో నింపి కవర్లలో కప్పి వర్షపు నీటిలో ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. అదే సమయంలో పెనగడప పంచాయతీ ఆవరణలో ఉన్న ప్రహరీగోడపై చెట్టు పడటంతో ఒక్కసారిగా గోడ కూలిపోయింది. ఆ సమయానికి ఆ పరిసర ప్రాంతంలో ఎవరు లేకపోవడంతో ప్రమాదం ఏమీ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

*పాల్వంచ, మే 18 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలంలోని లక్ష్మీదేవిపల్లి, గంగాదేవి గుప్ప గ్రామంలో మెగా టోర్నీని నిర్వహించారు. జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. క్రీడా మైదానాలుగా పాల్వంచ మండలంఒలని ఉల్వనూరు పంచాయతీ, లక్ష్మీదేవిపల్లి గ్రామం,



దంతెలబోర పంచాయతీ గంగాదేవి గుప్ప గ్రామాలను తీర్చిదిద్దనున్నారు. ఈ పోటీలను సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్ ప్రారంభించారు. జీఎస్ఆర్ యువసన సభ్యులు శర్వ అశోక్, సంపత్‌లు పాల్గొన్నారు. మొదటి బహుమతి రూ. 10,116, రెండో బహుమతి రూ.7,116 అని ప్రకటించారు. ఉత్సాహవంతులైన క్రీడాకారులు 9000086767, 9000074646, 95040,06999 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## కనీస సౌకర్యాలు లేని గ్రామాలు కోకొల్లలు

- వందేళ్లు అభివృద్ధి వెనక్కి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*సుజాతనగర్, మే 18 - ప్రభాతవార్త:*



రాష్ట్రంలో అనేక గ్రామాల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని, వాటిని కల్పించడంలో బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం సుజాతనగర్ మండలంలోని సర్వారం పంచాయతలో హేలావత్ తండాలో పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన గ్రామస్తులతో మాట్లాడారు. వారికున్న సాదకబాదలను అడిగి తెలుసుకున్నారు. టీఆర్ఎస్ సర్కార్ 9 ఏళ్ల పాలనలో రాష్ట్ర వందేళ్లు వెనక్కి పోయిందని, మారుమూల గ్రామాల్లో కనీస అవసరాలైన తాగునీరు, విద్య, వైద్యం, రహదారి, విద్యుత్ సౌకర్యం లాంటి కనీస అవసరాలు తీర్చకుండా కాలం వెళ్లదీస్తుందని ఆరోపించారు. బీఎస్పీతోనే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో శారద, ఇస్లావత్ రాం, భూక్యా రజిత, అచ్చమ్మ, జర్పుల లీలా, ప్రియాంక, భూక్యా రవిలు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొత్వాల

*పాల్వంచ, మే 18 - ప్రభాతవార్త:*


పాత పాల్వంచలోని పేరొందిన శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట జరిగి 9 వసంతాలు పూర్తి చేసుకొని 10వ వసంతం సందర్భంగా మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి చిలుకూరి దినకరశాస్త్రీ, దేవాలయం కమిటీ బాధ్యులు ముత్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం అభయాంజేయ స్వామికి పంచామృతాభిషేకం, సింధూరం పూజ, ఆకుపూజ, వడమాల పూజలు చేశారు. బుధవారం లక్ష్మీగణపతి పూజ, చివరి రోజు గురువారం దత్తాత్రేయ స్వామికి పుష్పాభిషేకం, అన్నాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల శ్రీనివాసరావు, కొత్వాల సత్యనారాయణ, ముత్యాల రమణమూర్తి, ముత్యాల కోటేశ్వరరావు, నూకల అశోక్, గూడపాటి నాగేశ్వరరావు, వెలువెంటి సుబ్రహ్మణ్యం, పాశం నాసరయ్య, ముదిగొండ శ్రీనివాస్, పాశంగోపాలరావు, రాంమోహన్‌రావు, లోగాని సత్యనారాయణ, పెద్దింటి రాంబాబు, మల్లెల నాగేందర్, పిల్లల గంగాధర్, గంధం నగేష్, కూన చంద్రలేఖ, ప్రమీల, అయినాల సుధాకర్, విజయలక్ష్మీ, మధురవాణి, గురిజాల పద్మ, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



## ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

*పాల్వంచ, మే 18 - ప్రభాతవార్త:*

విద్యార్థి దశ నుంచే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని చార్వాక అన్నారు. జన విజ్ఞాన వేదిక వేసవికాలం శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా గురువారం సభ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొల్లు నాగేశ్వరరావు అధ్యక్షతన మూడు రోజుల పాటు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఫన్ సైన్స్, మ్యాథ్స్ మేడ్ ఈజీ, మ్యాజిక్ మర్మం, ఒరిగామి, పేపర్ క్రాఫ్ట్, డ్రాయింగ్, ఆర్ట్, స్టోరీ టెల్లింగ్, చెస్ ఆదుదాం చలో ఇలా పలు అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ జిల్లా అధ్యక్షుడు కొఒల్లు నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు మరణించిన రైతు నాగేశ్వరరావుకు సంతాపం

*పాల్వంచ క్రైం, మే 18 - ప్రభాతవార్త:*



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పేట చెరువు గ్రామానికి చెందిన రైతు కేటీపీఎస్ కార్మికుడు ఏటుకూరి నాగేశ్వరరావు పిడుగుపడి మరణించాడు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంచిన ఆయన మృతదేహాన్ని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కనగాల నారాయణరావు, కందుకూరి రాము, దూళిపాల గోపాలకృష్ణ, కుమారస్వామిలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పవర్‌లిఫ్ట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారుడిని అభినందించిన ఎస్పీ వినీత్

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన గాలి రామ్మోహన్‌రావు అనే క్రీడాకారుడు ఈనెల 11 నుంచి 15 వరకు జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా గురువారం క్రీడాకారుడిని, కోచ్ సిటీస్టైల్ జిమ్ జీవి రామిరెడ్డిని జిల్లా ఎస్పీ వినీత్ తన కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ.. 72 సంవత్సరాల వయస్సులో కూడా ఈ రకంగా బరువులు ఎత్తి జిల్లాకు పేరు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గాలి రామ్మోహన్‌రెడ్డిని యువత, పలువురు పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## గిరిజన గురుకుల పీవీటీజీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

భద్రాచలం ప్రభాతవార్త:

2023-24వ విద్యాసంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో నడుపబడుతున్న గిరిజన గురుకుల పీవీటీజీ(ఆదిమ గిరిజన తెగల) కళాశాలలో టీటీడబ్ల్యూఆర్ పీవీటీజీ(బాలుర), టీటీడబ్ల్యూఆర్ పీవీటీజీ(బాలురు, బాలికలు) హయత్ నగర్, హైద్రాబాద్ నందు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం పొందుటకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గల కొండరెడ్డి బాలురు, బాలికలు పదవ తరగతి నందు 2021-22, 2022-23 విద్యాసంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరబడుచున్నవని ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ, సహాయ ప్రాజెక్టు అధికారి(జీఎ), ప్రాంతీయ సమన్వయధికారి(ఎఫ్‌ఏపీ) దేవీద్‌రాజు, ఖమ్మం రీజియన్ గురువారం ప్రకటనలో తెలియజేశారు. ప్రవేశం పొందగోరు గ్రూపులు ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ. కావున అర్హత గల విద్యార్థులు తమ దరఖాస్తులను ప్రాంతీయ సమన్వయాధికారి(ఎఫ్‌ఏపీ), ఖమ్మం రీజియన్ వారి కార్యాలయము నందు పని వేళలలో ఈనెల 19 నుండి 25 వరకు దరఖాస్తులు స్వీకరించబడుతాయని తెలిపారు.

## సాయి మందిరంలో ప్రత్యేక పూజలు

### -సాయిభక్తులకు మాగంటి

### సూర్యం జ్ఞాపకారంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న శ్రీసాయిబాబా వారి మందిరంలో గురువారం ఉదయం బాబాకు అభిషేకం అర్చన జరిపి స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినాధుని మందిరానికి వచ్చే భక్తుల సౌకర్యార్థమైన వేసవితాపాన్ని దృష్టిలో ఉంచుకుని మాగంటి సూర్యం జ్ఞాపకార్థంగా వారి కుటుంబసభ్యులు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాగంటి సూర్యం కుమారులు మాగంటి ప్రసాద్‌బాబు, మాగంటి రమేష్‌బాబులు మాట్లాడుతూ .. వేసవితాపాన్ని సైతం లెక్కచేయకుండా బాబా వారి దర్శనం కొరకు ఆలయానికి వచ్చి వారి సేవలో తరించే భక్తులందరికి వేసవికాలం మొత్తం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. అదేవిధంగా అన్నదెల్లెళ్ళయిన రసకొండ హర్షిత్, కోమల్‌సాయిలు కలిసి బాబా వారి మందిరంలో అన్నదాన కార్యక్రమం నిమిత్తం రూ.18వేలను విరాళంగా ఆలయ అధ్యక్ష, కోశాధికారి తుమ్మల సత్యనారాయణమూర్తి, కుంచాల రమేష్‌లకు అందజేశారు.



అన్నదానం దాతను శాలువాతో సత్కరించి వారి వారి మెమోంటో, రసీదును అందజేశారు. అనంతరం ఆలయం ఆవరణలో చలివేంద్రం ప్రారంభించారు. ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కుంచాల రమేష్, చారుగుళ్ళ సుబ్రహ్మణ్యం, గొర్ల వెంకటేశ్వరరావు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

## రెవెన్యూ, అటవీ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### ఇరు శాఖల సమన్వయంతో పనిచేయాలి జిల్లా కలెక్టర్ వీపి.గౌతమ్



ఖమ్మం, మే 18, ప్రభాతవార్త:

రెవెన్యూ, అటవీ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి ఇరు శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసీ సమావేశ మందిరంలో రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో రెవెన్యూ, అసైన్‌మెంట్, సీ.ఎల్.ఏ భూ సమస్యలపై కలెక్టర్ మాట్లాడుతూ ఎస్.ఆర్.ఎల్.పి ప్రాజెక్టుకు వినియోగించిన అటవీశాఖ భూములకు బదులుగా రెవెన్యూ భూములను సమకూర్చాలని , ఎటువంటి సమస్యలు తలెత్తకుండా జాయింట్ సర్వే చేపట్టాలన్నారు. సీపీఏ భూములలో సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంల అధనపు కలెక్టర్ ఎన్.మధుసుధన్, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీఓలు రవీంద్రనాథ్, సూర్యనారాయణ, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, కలెక్టరేట్ సూపరిండెంట్ మదన్ గోపాల్, తహసీల్దార్‌లు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్‌ల దొంగను అరెస్ట్ చేసిన భద్రాచలం పోలీసులు

### -రూ.2.5లక్షల విలువగల 16 సెల్ ఫోన్‌లు రికవరీ

భద్రాచలం క్రైం ప్రభాతవార్త:

భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం పట్టణ పరిసర ప్రాంతాల్లో సెల్ ఫోన్‌ల దొంగతనాలు జరుగుతున్నాయని వక్కా సమాచారంతో భద్రాచలం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేయగా భద్రాచలం పట్టణానికి చెందిన బానోతు ఫణి కుమార్ అలియాస్ మధు మరో ఇద్దరు పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకు తిరుగుతున్న దొంగలను చాకచక్యంగా సీసీ కెమెరాల సహాయంతో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.2.50లక్షల విలువగల 16 సెల్ ఫోన్‌లను రికవరీ చేశారు. భద్రాచలానికి వచ్చే భక్తులను టార్గెట్ చేసి రాత్రి సమయంలో ఆలయ పరిసర ప్రాంతాలలో నిద్రిస్తున్న భక్తుల పక్కలో గల సెల్ ఫోన్‌లను దొంగలించుకుపోతున్న ముగ్గురు వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు, వారి వద్ద నుండి 16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాచలం పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు దొంగతనాలకు అలవాటు పడి గత కొంతకాలం నుండి భద్రాచలం కరకట్ట, రామాలయం పరిసరాల ప్రాంతాల్లో దూరం నుండి వచ్చిన భక్తులను టార్గెట్ చేసి రాత్రి సమయంలో వారు బహిరంగ ప్రదేశాల్లో వారి సెల్ ఫోన్‌లను పక్కనపెట్టి నిద్రిస్తున్న సమయంలో వారి సెల్ఫోన్లను దొంగిలించి పట్టణంలోని కొన్ని సెల్ఫోన్ దుకాణాలలో అనధికారంగా తక్కువ రేటుకి అమ్మి డబ్బులు జల్సాలకు ఉపయోగిస్తున్నారు. ఇదే క్రమంలో వారు దొంగిలించిన సుమారు రూ.2.50లక్షల విలువ గల 16 సెల్ ఫోన్లను భద్రాచలం పోలీసు వారు పట్టుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు. అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టైన్ ఇన్స్పెక్టర్ నాగరాజురెడ్డి, ఎస్ఐలు శ్రీకాంత్, మధు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత సాధించిన విద్యార్థులు ఈ నెల 25లోగా పాఠశాలలో చేరాలి

### -ఐటీడీఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త:

2023-24 విద్యాసంవత్సరానికి 6,7,8,9వ తరగతిలో మిగిలిన సీట్ల కోసం నిర్వహించిన పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు ఈనెల 25వ తేదీలోగా పాఠశాలలో చేరాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ, సహాయ ప్రాజెక్టు అధికారి, సమన్వయాధికారి (ఎఫ్‌ఏపీ) దేవిడ్‌రాజ్, ఖమ్మం రీజియన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు రాసిన పరీక్ష ఫలితాలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ విడుదల చేశారని పేర్కొన్నారు. పరీక్ష రాసిన విద్యార్థులు ఆన్లైన్ వెబ్ సైట్ నుంచి పత్రాలను డౌన్‌లోడ్ చేసుకొని వారికి కేటాయించిన పాఠశాలలో కుల, ఆదాయ, నివాస ధృవపత్రాలు, టీసీ, బోనఫైడ్ సర్టిఫికేట్లు సమర్పించి అడ్మిషన్ పొందాలని సూచించారు.

## ఇవిఎం గోడౌన్‌లో నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్

ఖమ్మం, మే 17, ప్రభాతవార్త:



ఇవిఎం గోడౌన్‌లో నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ వీపి. గౌత మ్ అన్నారు. గురువారం కలెక్టర్ ఐడిఓ సీ ఆవరణలో నిర్మించనున్న ఇవిఎం గోడౌన్ నిర్మాణ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలిం చారు. రూ. 2.7 కోట్ల వ్యయ అంచనాలతో గోడౌన్ నిర్మాణ: జరగనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రతా, డిజైన్ పరంగా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా అధనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, ఆర్ అండ్‌బి శాఖ ఇఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, ఎల క్షన్ సూపరిండెంట్ రాంబాబు, ఏఈఈ విశ్వనాథ్, అధికారులు, తదితరులున్నారు.

## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం నగరంలోని రిక్కా బజార్ సెంటర్‌లో గల 26వ డివిజన్, 25వ డివిజన్, 39వ డివిజన్‌ల కలిసి ఉండే కూడలియందు ప్రజలకు, బాటసారులకు, వాహనదారులకు అసౌకర్యంగా చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారని భారతీయ జనతా పార్టీ 1వ పట్టణ అధ్యక్షులు పిల్లల మర్రి వెంకట నారా యణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మారుతి వీరభద్ర ప్రసాద్ జిల్లా అధి కార ప్రతినిధి మా ట్లాడుతూ.. నిత్యం వేల మంది ప్రయా ణించే రోడ్లు అస్తవ్యస్తంగా రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంటలు ఉండటం వల్ల ప్రమాదాలు జరు గుతూ అనేకమంది వాహ నాలు ఆ గుంటలో పడి ప్రమాదాలకు గురవుతున్న అధికార పక్ష నాయకులు చూసి చూడన ట్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహ రించడం సిగ్గు మాలిన చర్య అని, తక్షణమే ప్రజలకు అసౌకర్యం కలిగించే శిథిలమైన కాలువలను పునర్నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్య క్షురాలు మంద సరస్వతి, సీనియర్ నాయకులు బండారు శ్రీనివాసరావు, 1 టౌన్ ప్రధాన కార్యదర్శి దీకొండ శ్యామ్, దార్ల శంకర్ గౌడ్, పావని నా గ, 1వ పట్టణ యువమోర్చా అధ్యక్షులు దాసరి శివ, రాజేష్, మారుతి శేష పనికుమార్ శర్మ, బెందడి శ్రీనివాస్, ఊరుకొండ ఖాదర్‌బాబు, స్థానికు లు పాల్గొని ధర్నా నిర్వహించారు.

# ధాన్యం, మొక్కజొన్న సేకరణలో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్

ఖమ్మం, మే 18, ప్రభాతవార్త:

ధాన్యం, మొక్కజొన్న సేకరణలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. గురువారం ఐడిఓసీలోని కాన్ఫిరెన్స్ హాల్లో అధికారులు, మిల్లర్లు, ట్రోన్స్ పోర్టర్‌లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రాలలో సేకరించిన ధాన్యం ఎప్పటికప్పుడు కేటాయించిన రైస్ మిల్లర్లకు రవాణా అయ్యేలా పకడ్బంధీ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 236 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు, ఇప్పటి వరకు 186 కేంద్రాల ద్వారా 9.743 మంది రైతుల నుంచి 90,651.680 మెట్రిక్ టన్నుల ధాన్యం



సేకరణ చేసినట్లు తెలిపారు. 84,667.440 మెట్రిక్ టన్నుల ధాన్యం సంబంధించిన మిల్లులకుఉ తరలించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 1,633 మంది రైతులకు రూ. 19 కోట్ల 88 లక్షల 55 వేల 128 లు ధాన్యం మొత్తం వారి వారి ఖాతాలలో జమచేయడం జరిగిందని తెలిపారు. ఆన్‌లైన్ నమోదులు వెంటనే పూర్తి చేయాలని, రవాణాకు వాహనాలు ఏర్పాటు వెంట వెంటనే చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణ ఎక్కువుగా జరుగుతున్న కేంద్రాల వద్దకు అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలన్నారు. గన్నీ బ్యాగులు అవసరమైన చోట అందజే యాలన్నారు. జిల్లాలో 41 మొక్కజొన్న సేకరణ కేంద్రాలను ప్రతిపాదించి, ఇప్పటి 31 కేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు 11 కొనుగోలు కేంద్రాల్లో 751 మంది రైతుల నుంచి 4,623.903 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఏక్యూ ఖచ్చితంగా పాటించాలన్నారు. అధనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, ఆర్డీవోలు రవీంధ్రనాథ్, సూర్యనారాయణ, డిఆర్డీఓ విద్యా చందన, డిసిఓ విజ య కుమారి, డిసిఎస్ఓ రాజేంధర్, ఆర్డీఓ కిషన్‌రావు, డిఎంసీఎస్ సోములు, డిఎంవో నాగరాజు, డిఎం మార్క్ ఫెడ్ సునీత, ఏడి అగ్రికల్చర్ సరిత, భారత ఆహార సంస్థ డివిజన్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు,అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కాంగ్రెస్ కంచు కోట అని నిరూపించాలి

## -ఖమ్మం పీపుల్స్ మార్చ్ ముగింపు సభను విజయవంతం చేయాలి

## -మాజీ మంత్రి సంభాని

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కంచుకోట అని మరోమారు నిరూపించాలని మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభపై మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులతో సమయాత్త సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. జూన్ 10 నుండి 15వ తేదీ మధ్యలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ఆదిలాబాద్ జిల్లాలో మొదలుపెట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఖమ్మం జిల్లాకు చేరుకోనున్నదని, అందులో భాగంగా టీపీసీసీ, సీఎల్పీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ముగింపు సభకు ఆల్ ఇండియా



కాంగ్రెస్ కమిటీ సభ్యులు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొనున్నారని అన్నారు. అన్ని మండల, పట్టన, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని భట్టి విక్రమార్క పాదయాత్ర ముగింపు బహిరంగ సభను విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షలు, భద్రాచలం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెండోసారి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమితులైన పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. సుమారు 60 రోజుల నుంచి కొనసాగుతున్న సిఎల్పి నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర జూన్ 10 నుంచి 15వ తేదీ మధ్యలో ఖమ్మం జిల్లాకు చేరుకుంటుందని అన్నారు. సిఎల్పి అంటే అసెంబ్లీలో ప్రజా సమస్యలపై గొంతు విప్పటమే కాకుండా ప్రజల మధ్య తిరుగుతూ వారి సమస్యలను తెలుసుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని మల్లు భట్టి విక్రమార్క సమమస్యలను తెలుసుకుంటున్నారని తెలిపారు. ఖమ్మంలో నిర్వహించనున్న ముగింపు సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజుల క్షేమంగా ఉండాలంటే రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పీసీసీ సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం నగర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పీసీసీ సభ్యులు వడ్డే నారాయణరావు, పీసీసీ సభ్యులు మాలోత్ రాందాస్‌నాయక్, పీసీసీ సభ్యులు బైరు మనోహర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా ఎస్‌సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, ఎల్‌డిఎం ఇంచార్జులు మద్దినేని రమేష్, మోతుకూరి ధర్మారావు, ఏనుగుల అర్జునరావు, నగర కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, లాకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన భారతి చంద్రం, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రామలక్ష్మణ్, ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, సాదే శంకర్, నగర మైనార్టీ అధ్యక్షులు అబ్బాస్, నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు శంకర్‌నాయక్, శ్రీశైలం ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## కులం పేరుతో దూషించిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## విలేకరుల సమావేశంలో మాజ సర్పంచ్ తేజావత్ కళావతి

ఖమ్మం, మే 18, ప్రభాతవార్త:

కులం పేరుతో దూషిస్తూ మా ఇంటిని ద్వసం చేసిన వారిపై ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాజీ సర్పంచ్ కళావతి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రఘునాథపాలెం మండలం, వి. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన మా మామ




తేజావత్ మంగ్యాకు తేజావత్ సింగ్, తేజావత్ పంతులు ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. తన ఆస్థిని ఇద్దరు కుమారులకు సమాన వాటాలుగా పంచి ఇచ్చారని, పెద్ద కొడుకు తేజావత్ సింగ్ తనకు వచ్చిన ఆస్థిని కుతుంబాక కిషోర్ కు రూ. 1 కోటి 60 లక్షలకు అమ్ముకున్నాడని తెలిపారు. చిన్న కొడుకు తేజావత్ పంతులుకు చెందిన స్థలాన్ని కబ్జా చేసేందుకు, తాను కొన్న భూమి పంతులు భూమిలో కలిపి ఉందని కుతుంబాక కిషోర్, కాపా ఆదినారాయణ, కాపా భూచక్రం, చీటి కోటయ్య, చీటి వెంకటి, జంగాల శ్రీనివాసరావు, పరిటాల ముత్తయ్యతో పాటు 14 మంది అగ్ర కులస్థులు మా ఇంటిని ద్వంసం చేసి కులంపేరుతో దూషిస్తూ నన్ను, నా భర్తను మరియు నా కొడుకుని చంపడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఇట్టి విషయమై రఘునాథపాలె పోలీసులకు ఫిర్యాదు చేసినా, పట్టించుకోలేదని ఆవేధన వ్యక్తం చేశ్రారు. కులం పేరుతో దూషించిన వారిపై ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి మాకు రక్షణ కల్పించాలని ఆమె వేడుకున్నారు. తేజావత్ దుర్గమ్మ,తేజావత్ సౌమిత్, భూక్యా భరత్ తదితరులు పాల్గొన్నారు.




# బోధనేతర సిబ్బంది పోస్టులకు ధరఖాస్తుల ఆహ్వానం

## -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త:

ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో నడపబడుతున్న తెలంగాణ గిరిజన గురుకుల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో బోధనేతర సిబ్బంది పోస్టుల కొరకై గిరిజన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధనేతర సిబ్బందిని అవుట్ సోర్సింగ్ పద్ధతిని ఉద్యోగ నియామం చేయటం జరుగుతుందని, బోధనేతర సిబ్బందిగా పని చేయుటకు అభ్యర్థుల యొక్క విద్యార్హతలలో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని తెలియజేశారు. టేకులపల్లి, ములకలపల్లి, గండుగులపల్లి, పాల్వంచ, చర్ల, దుమ్ముగూడెం, గుండాల, సింగరేణిలలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లలో స్వీపింగ్ అండ్ శానిటేషన్ స్టాఫ్ పోస్టులు కలవని, దీనికి 7వ తరగతి విద్యార్హత కలిగిన మెమోను తీసుకురావాల్సి ఉంటుందని అన్నారు. అదేవిధంగా కుకింగ్, సర్వింగ్ స్టాఫ్‌కై పోస్టులు ఖాళీగా ఉన్నవని, దీనికై వంటచేయువారికి, హెల్పర్స్‌కు రెసిడెన్షియల్ ఇనిట్యూషన్స్‌లో అనుభవం కలిగి ఉండాలని తెలియజేశారు. కావున అభ్యర్థులు దరఖాస్తులు ఈనెల 20 నుండి 26 లోగా ప్రాంతీయ సమన్వయాధికారి కార్యలయం ఐటీడీఏ భద్రాచలం నందు కార్యాలయ పనివేళలలో మాత్రమే సమర్పించాలని, దరఖాస్తు ఫారం ధర రూ.100 చెల్లించి పొందిన ఆ దరఖాస్తు ఫారంను జాగ్రత్తగా ఎటువంటి తప్పిదములు లేకుండా పూరించి స్వయంగా సమర్పించవలసి ఉంటుందని, తదుపరి అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించిన అనంతరం వారి విద్యార్హతల ఆధారంగా మెరిట్, స్థానికత ప్రాతిపదికన పోస్టుల వారీగా నిభంధనలను అనుసరించి సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేయబడునని తెలియజేశారు. ఈ సందర్భంగా గౌతమ్ పోట్రూ, ఏపీఓ డేవిడ్‌రాజఖ్, ఖమ్మం రీజియన్ వారు ఈ సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవలెనని దరఖాస్తుదారులకు తెలియజేశారు. వివరాలకు 8790339243, 9949723291 ఫోన్ నెంబర్‌లను సంప్రదించగలరు.

# ప్రజాపోరాటాల్లో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావడమే సైదన్నకు ఇచ్చేఘననివాళి

## -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:

ప్రజా పోరాటాల్లో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం కావటమే సైదన్నకు మనం ఇచ్చే ఘన నివాళి, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా



వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజా కళాకారుడు, సిపిఎం పార్టీ మాజీ పట్టణ కమిటీ సభ్యులు కామ్రేడ్ తోటకూర సైదయ్య 20వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన అశోక్‌నగర్ కొత్తకాలనీలో జరిగింది. ముందుగా పార్టీ పతాకాన్ని మచ్చ వెంకటేశ్వర్లు ఆవిష్కరించి సైదయ్య స్థూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ.. అశోక్‌నగర్ కొత్తకాలనీలో పార్టీ నిర్మాణంలో సైదయ్య కీలకపాత్ర పోషించారని అన్నారు. సైదయ్య రాజకీయపరంగా అనేక వత్తిడులకు గుర్రైనప్పటికి ఎర్రజెండాను వదలలేదని, అనేక కష్టాలను ఎదుర్కొని మార్క్సిస్టు పార్టీ ఔన్నత్యాన్ని నిలిపాడని కొనియాడారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు మాట్లాడుతూ.. సైదయ్య పార్టీ పోరాటాలతో పాటు వరదల సమయంలో ప్రజలకు అండగా ఉండేవాడని, రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనేవాడని, సేవా కార్యక్రమల్లో పాల్గొనేవారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి.సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఎన్.నాగరాజు, భూపేంద్ర, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, సతీష్, శాఖ కార్యదర్వులు సుశీల, జయ, సిఐటియు నాయకులు చంద్రలీల, పార్టీ సభ్యులు ఝాన్సీ, హైమావతి, ఆదిలక్ష్మి, రాజేంద్రప్రసాద్, మునీశ్వరరావు, సైదయ్య కుమారుడు సందీప్, ప్రదీప్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## రేపు మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

అశ్వాపురం,మే18,ప్రభాతవార్త.

ఈ నెల 20న ఉదయం 10.30గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వరప్రసాద్ గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. జెడ్పీటీసీ సభ్యులు,ఎంపీటీసీలు,సర్పంచులు,జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు,అన్ని ప్రభుత్వశాఖల అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని తెలిపారు.

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

అశ్వాపురం,మే18,ప్రభాతవార్త.



మండలపరిధిలోని మిట్టగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ ముత్తినేని సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటిచూపు మందగించిన ప్రతిఒక్కరు కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగ పర్చుకోవాలని,పైసా ఖర్చులేకుండా మీ ప్రాంతంలోనే అధునాతన పద్ధతిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టగూడెం సర్పంచ్ పర్శిక రాజమ్మ,డాక్టర్ నరహరి, మండల వైద్యాధికారిణి సంకీర్తన, ఎంపీడీఓ వరప్రసాద్,డీఈఓ స్వర్ణలత,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఎంపీహెచ్ఎస్ రాజమ్మ,నాగమణి,కనకమ్మ,ఎంఎల్‌హెచ్‌పి మౌణ్యశ్రీ, సాయిరత్న, ఆశావర్కర్లు అమల, అరుణ, నాగమణి, తిరుపతమ్మ,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గాలిదుమారానికి లేచిన ఇండ్లపైకప్పులు



అశ్వాపురం,మే18,ప్రభాతవార్త.

గాలిదుమారం బీభత్సానికి మల్లెలమడుగు పంచాయతీలో పలువురి ఇండ్లపై కప్పులు లేచిపోగా,మరికొన్ని ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గురువారం మధ్యాహ్నం అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో గాలిదుమారం బీభత్సవం సృష్టించింది. గాలిదుమారానికి ఇండ్లపైనున్న రేకులు లేచి వంద అడుగుల దూరంగా పడిపోయాయి. గ్రామంలోని జాలె పూలమ్మ, పాలపాటి బుచ్చమ్మ,వేల్పుల వీరరాఘవులు,బైరు సాంబయ్య, రేపల్లె క్రిష్ణ, నోముల బుచ్చయ్య,గంగాభవాని ఇండ్లపైనున్న రేకులు పూర్తిగా లేచిపోయాయి.గాలిదుమారానికితోడు ఉరుములు,మెరుపులతో తేలికపాటి వర్షం పడటంతో బాధితులు పక్కనవున్న ఇండ్లకు వెళ్లి తలదాచుకున్నారు.గాలిదుమారం అనంతరం తమ ఇంటిపైకప్పుల రేకులు ఎక్కడ పడ్డాయో వెతుక్కున్నారు.బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ బాధితుల ఇండ్లను సందర్శించి జరిగిన నష్టాన్ని ఎమ్మెల్యే రాగా కాంతారావు,తహశీల్దార్ ఎం.ఎ కృష్ణకు వివరించారు.బాధితులను ఆదుకుంటామని భరోసా కల్పించారు.

# నోరు ఊరిస్తోంది..కల్తీ కాటేస్తోంది

మణుగూరు ఓ సూపర్ మార్కెట్‌లో

గడువు ముగిసిన నూనె

ప్యాకెట్లు,నిత్యాసర సరుకుల

విక్రయాలు

-అనారోగ్యాల బారిన ప్రజలు



మణుగూరు రూరల్,మే 18 ప్రభాతవార్త:

మణుగూరు మండల కేంద్రంలో ధనార్జనే ధ్యేయంగా కొంతమంది కల్తీ కేటుగాళ్లు దందా చేపడుతున్నారు. నాణ్యతాప్రమాణాలను గాలికొదిలి నిత్యవసరాలను తయారు చేస్తున్నారు. ఊరు,పేరు ప్యాకింగ్,గడువు తేదీ లేకుండానే విక్రయిస్తున్నారు. బియ్యం,పప్పు,కారం,నూనె చివరకు అల్లం పేస్ట్ సైతం కల్తీ చేస్తూ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇది ఇలా ఉంటే మణుగూరు ప్రధాన రహదారిలోని ఓ సూపర్ మార్కెట్ నిర్వాహకులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని గడువు ముగిసిన(ఎక్స్‌పైరీ డేట్) దాటిపోయిన నూనె ప్యాకెట్లు,నాసిరకం నిత్యావసర సరుకులు విక్రయిస్తూ డబ్బులు దండుకుంటున్నారు. అదేవిధంగా బ్రాండెడ్ నూనెల ముసుగులో కల్తీ నూనెలు అమ్ముతున్నట్లు సమాచారం. తదవ మరీ కొంతమంది వ్యాపారులు నాణ్యత లేని నిత్యావసర సరుకులను షాపుల్లో,తమ ఇళ్లలో తయారు చేసి దర్జాగా అమ్ముకోని కొనసాగిస్తున్నారు.

**నోరు ఊరిస్తోంది..కల్తీ కాటేస్తోంది:**

మణుగూరు తెలంగాణ చౌరస్తాలోని ఓ హోటల్‌లో నాసిరకమైన ఆహారపదార్ధాలు తయారు చేస్తున్నారు. నల్లగా మాడిన,నాణ్యత లేని నూనెను మరలా మరలా వాడటం వలన క్యాన్సర్ ఇతర అనారోగ్యాలకు కారణమని తెల్సిన లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు. కంటికి ఇంపుగా కనిపించేలా ఆహార పదార్ధాలు తయారు చేసి వేడివేడిగా వడ్డిస్తున్నారు. కల్తీ నూనె నేపథ్యంలో అనేకమంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారుల తనిఖీలు కొరవడటంతో వ్యాపారులు నాణ్యతకు తిలోదకాలు ఇచ్చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల ప్రాణాలతో చెలగాటమాటుతున్న వ్యాపారులను కఠినంగా శిక్షించాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

## మున్నూరు కాపులు రాజకీయాలను శాసించే శక్తిగా ఎదగాలి

-మణుగూరు మండల మున్నూరు కాపు సంఘం

అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమోహన్,సురేష్

మణుగూరు, ప్రభాతవార్త, మే 18:



మున్నూరు కాపులు సంఘటితంగా ఉంటూ రాబోయే ఎన్నికల్లో రాజకీయాలను శాసించే శక్తిగా ఎదగాలని మున్నూరు కాపు సంఘ అధ్యక్ష కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్,గాండ్ల సురేష్‌లు అన్నారు. గురువారం మణుగూరు పివీ కాలనీ రామాలయంలో మండల మున్నూరు కాపు సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సింగరేణి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఇందేరి శంకర్,ప్రధాన కార్యదర్శిగా రాంనర్సయ్య,కోశాధికారిగా రమేష్‌లను ఎన్నుకున్నారు.

## ఫిట్టర్ల ట్రాన్స్‌ఫర్‌లను నిలిపి వేయాలి

-మణుగూరు ఏరియా ఏఐటియూసీ

బ్రాంచ్ సెక్రటరీ వై.రాంగోపాల్

మణుగూరు, ప్రభాతవార్త, మే 18:



మణు గూరు ఏరియాలో పని చేస్తున్న ఫిట్టర్లను గోదావరిఖనికి బదిలీ చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని ఏరియా ఏఐటియూసీ బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. రెండు సంవత్సరాల క్రితమే ఇప్పుడు ఉన్నవారంగా బదిలిపై మణుగూరు ఏరియాకు వచ్చారన్నారు. యాజమాన్యమే ట్రాన్స్‌పర్ పేరుతో మణుగూరుకు పంపిందని,మరలా ఇప్పుడు వారిని సర్‌ప్లస్ పేరుతో ఎలా ట్రాన్స్‌ఫర్ చేశారని ప్రశ్నించారు. వారంతా భయభ్రాంతులకు గురవుతున్నారని వెంటనే ట్రాన్స్‌పర్ నిలిపి వేసి మణుగూరు ఏరియాలోనే కొనసాగేలా చూడాలన్నారు.

## కూనవరం నుండి బొంబాయి కాలనీ వరకు రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి

మణుగూరు, ప్రభాతవార్త, మే 18:




మణుగూరు మండలం కూనవరం రైల్వేగేట్ నుండి మణుగూరు ఏరియా బొంబాయి కాలనీ మహాత్మగాంధీ విగ్రహం వరకు గల సింగిల్ రోడ్డును వెడల్పు చేసి తారుతో వెంటనే మరమ్మత్తులు చేపట్టాని కాలనీ వాసులు గురువారం మహాత్ముని విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు స్పందించి పనులు చేపట్టకపోతే ఆ ందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్‌డీ నాసర్‌పాషా, వెంకటేశ్వర్లు, కుమారస్వామి, లక్ష్మీనారాయణ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవ తప్పిదాలతోనే అధిక ఉష్ణోగ్రతలు

- మణుగూరు ఏరియా ఇంచార్జీ జీఎం జి.నాగేశ్వరరావు

మణుగూరు, ప్రభాతవార్త, మే 18:



భరించలేని అధిక ఉష్ణోగ్రతలు,వడగాలులతో రాష్ట్ర ప్రజలే కాకుండా పశు పక్ష్యాదులు కూడా అల్లాడి పోతున్నాయని అందుకు కారణం వాతావరణంలో వచ్చిన అనూ హ్యమైన మార్పులు, ఆ మార్పులకు కారణం నిస్సందేహంగా మానవ తప్పిదాలేనని మణుగూరు ఏరియా ఇంచార్జీ జనరల్ మేనేజర్ జి. నాగేశ్వరరావు అన్నారు. గురువారం మణుగూరు జీఎం కార్యాలయంలో వచ్చే నెల 5వ తేదిన జరగనున్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సౌజన్యంతో సింగరేణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన జీవన విధానం మార్చుకొని భూతాపం తగ్గించేందుకు వృక్ష సంపదను కాపాడుకోవాలన్నారు. మొక్కలను విరివిగా నాటుతూ చెట్లను పెంచాలన్నారు. ఎస్వోటు జీఎం లలిత్‌కుమార్, డీజీఎంలు

# జేకే-5 ఓసీని సందర్శించిన సేఫ్టీ జీఎం




**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితలగనిని జీఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్ జె.కుమారస్వామి గురువారం సందర్శించారు. ఈనెల 17 నుంచి 31 వరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఓపెన్ కాస్ట్ మైన్స్ లో లైట్ మోటార్ వాహనాలు, వాటి కదలికలు, ఉద్యోగుల రవాణా కోసం ఇతర వాహనాలపై భద్రత అవగాహన పక్షోత్సవాలు అనే అంశంపై పక్షోత్సవాలను జేకే-5 ఉపరితలగనిలో నిర్వహిస్తున్న తీరును ఏరియా సేఫ్టీ అధికారి పంజాల శ్రీనివాసు, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ లైట్ మోటార్స్ వాహన డ్రైవర్లు, వారికి క్వారీ కేటాయించిన పార్కింగ్ స్థలంలో మాత్రమే పార్కింగ్ చేయాలని, వారు భారీ వాహనాలు తిరిగే ప్రదేశంలో లైట్ మోటార్ వెహికల్ తిరగరాదని, లైట్ మోటార్ వెహికల్ కొరకు కేటాయించిన ప్రదేశంలోనే వాటిని



నిలుపాలని, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లు వారి వాహనము, అధికారులు సూచించిన వేగంతో (ఎస్ఓపి) ప్రకారం మాత్రమే నడపాలని, తేలిక పాటి వాహన డ్రైవర్లు తమ వాహనం ఫిట్నెస్ లో ఉండేలా చూసుకోవాలని, ఎర్రజెండాను అమర్చాలని, డ్రైవర్లు తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపి, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, ఉద్యోగుల రవాణా కోసం అధికారులు తెలిపిన భద్రతా నియమాలను పాటిస్తూ జీరో హార్మ్ సింగరేణిని సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ పి.శ్రీనివాసు, ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వి.కిషన్, డీవైపీఎం జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
ఆపదలో ఉన్న సమయంలో వైద్యానికి ఖర్చులు లేని పేదలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ పేర్కొన్నారు. గురువారం టేకులపల్లి మండలం దాసుతండా పంచాయతీ లచ్చుతండాకు చెందిన భూక్య నందా గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న అతడికి స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకుల సహకారంతో ఎమ్మెల్యే హరిప్రియనాయక్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్‌కు పంపారు.సీఎం సహాయ నిధి నుండి 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి చెక్కు హైద్రాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో చికిత్స కోసం బాధిత కుటుబ సభ్యులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోని పేదలను అదుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవానలి కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బానోత్ రవికుమార్, మాలోత్ పూల్‌సింగ్‌నాయక్, లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవంపై అవగాహన నిర్వహణ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజినల్ ఆఫీస్ కొత్తగూడెం ఆదేశాలతో ప్రపంచ పార్యవరణ దినోత్సవంపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు మాట్లాడుతూ వీలైనంత వరకు మనం మన పర్యావరణాన్ని కాపాడుకోవాలని, ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటాలని, వాయు కాలుష్యాన్ని వీలైనంతగా తగ్గించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని,



పర్యావరణ పరిరక్షణతోనే జీవన మనుగడ సాధ్యమవుతుందని సింగరేణి సంస్థ పర్యావరణాన్ని కాపాడేందుకు అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. పర్యావరణ హితమైన జీవన విధానం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు మిషన్ లైఫ్ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, జేకే ఉపరితలగని ప్రాజెక్టు అధికారి బి.వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎన్విరాన్మెంట్ అధికారి ధనుంజయరెడ్డి, సీనియర్ పర్సనల్ అధికారి కె.సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## వెంకటమ్మ ఆశయ సాధనకై పోరాడాలి



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
న్యూడెమోక్రసీ ఇల్లెందు పట్టణ కమిటీ సభ్యురాలు, పీఓడబ్ల్యూ జిల్లా నాయకురాలు దండు వెంకటమ్మ ఆశయ సాధనకై పోరాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందు స్టేషన్ బస్తీలో నిర్వహించిన దండు వెంకటమ్మ సంతాపసభలో ఆయన మాట్లాడారు. పార్టీలో చీలికలు వచ్చినా తాను నమ్మిన రాజకీయాల వెనక దృఢంగా నిలబడి తుదిశ్వాస విడిచే వరకు న్యూడెమోక్రసీ రాజకీయాల వెనుక నిలబడటం విశేషమన్నారు. వెంకటమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి అధ్యక్షత వహించగా, నాయకులు యాకన్న, పొడుగు నరసింహారావు, వై.జానకి, చింత రజిత, తోటేటి నాగేశ్వరరావు, డి.ప్రసాద్, చంద్రన్న, బానోత్ రామ్‌సింగ్, బానోత్ రవినాయక్, గుండాల మల్లికార్జున్, వై.ప్రకాష్, సురేందర్, రాజేష్, నరసింహారావు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు క్వార్టర్స్ కోసం కౌన్సెలింగ్



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు ఏరియాలోని ఎస్ఓటూ జీఎం కార్యాలయంలో గురువారం సింగరేణి ఉద్యోగులకు బి-టైప్ క్వార్టర్ కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్‌లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించారు. ఎస్ఓటూజీఎం మల్లారపు మల్లయ్య మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారీచేయబడతాయని, కార్టర్ ఎలాట్ మెంట్ కమిటీ వారు పూర్తిగా పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వార్టర్లు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్న పాల్గొన్నారు.

## టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు జశ్వంత్‌కు నివాళులు

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :**
టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు పనికర జశ్వంత్‌యాదవ్ రెండో వర్ధంతిని ఇల్లెందు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు దాసరి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు చాందావత్ రమేష్‌బాబు, పట్టణ అధ్యక్షుడు గోపాలకృష్ణలు మాట్లాడుతూ జశ్వంత్‌యాదవ్ చిన్న వయసులోనే తెదేపా కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనే వాడని, పార్టీ కేటాయించిన పనులు ఎంతో కీలకంగా వహించి పనిచేసే వారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌తివారి, జాని, ముక్కు శ్రీవేద్, వాసం వినీత్, శ్యామ్ పొదిల పాల్గొన్నారు.

## అంబేడ్కర్ భవన నిర్మాణానికి భూమిపూజ



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ఇల్లెందు నియోజకవర్గ కేంద్రంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ గురువారం భూమి పూజ చేశారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో రూ.2.15 కోట్ల వ్యయంతో నిర్మించే భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. భూమి పూజ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు అంకెపాక నవీన్, సయ్యద్ ఆజాం, తోట లలితశారత, జేకే శ్రీను, సంద బిందు, చీమల సుజాత, కుమ్మరి రవీందర్, వాంకుడోత్ తార, మున్సిపల్ కమీషనర్ అంకుషావలి, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నెమలి ధనలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివారి, నాయకులు పీవీ కృష్ణారావు, గిన్నారపు రవి, సంద ప్రవీణ్, పాబోలు కిరణ్, ఎర్ర ఈశ్వర్, టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మేకల శ్యామ్, గిన్నారపు రాజేష్, మెరుగు కార్తీక్, పాలడుగు రాజశేఖర్, నెమలి నిఖిల్, లలిత్, గంద్రతి చంద్రావతి, బొప్పి భాగ్యలక్ష్మి, నారాయణమ్మ, మధుకర్, మధు, ఆర్మీ రవి, వనమ్మ, సంజీవ్‌లు పాల్గొన్నారు.

# దమ్మపేట కు ఆ రెండూ రావు : జలగం

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*

దమ్మపేట మండల ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్టీసి బస్టాండ్ కు బస్సులు ఎప్పటికైనా రావని, ఎవరైనా తీసుకువచ్చేవారుంటే వారిని స్వాగతిస్తానని కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు, టిఆర్‌యస్ నాయకులు జలగం వెంకటరావు స్పష్టం చేశారు. గురువారం పట్టణంలోని చిన్నశెట్టి సత్యనారాయణ ఇంటికి ఆత్మీయపలకంరింపుగా వచ్చిన జలగం కొద్దిసేపు పాత్రికేయులతో ముచ్చటించారు. ముందుగా జలగం అభిమానులు చిన్నశెట్టి శశి, తన అనుచం కార్యకర్దలతో కలిసి శాలువాతో సత్కరించారు. పలుసమస్యలపై వివరించారు. జలగం ద్వారా లబ్దిపొందిన వారిని పరిచయం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జలగం మీడియా అడిగిన ప్రశ్నలకు సమాదానంగా శిధిలావస్థలో ఉన్న ప్రయాణీకుల ప్రాంగణానికి బస్సులు రావడంలేదని, తద్వారా గ్రామస్థులు అనేక ఇబ్బందులు ఎదర్కొంటున్నారని ,బస్సు సౌకర్యాలు కల్పించాలని అడగిన నేపద్యంలో దమ్మపేటకు బస్సులు రావడం కష్టమని



అన్నారు. ఎందుకంటే మందలపల్లి నుండి దమ్మపేటకు రావడానికి నాలుగు కిలోమీటర్ల దేరం ఉందని, అంతటి ఖర్చుల మందం ఇక్కడి ప్రయాణీకులు ఎవరూ బస్సులను ఉపయోగించుకోరని, దాని వలన ఆర్టీసి కి వేలరూపాయల నష్టం వస్తుందని అన్నారు. గతంలో కూడా స్థానికుల కోరిక మేరకు బస్సులు రావడం లేదని అడిగిన సందర్బంలో కొంతకాలం ప్రతిబస్సు వచ్చేలా అధికారుల ద్వారా చేశామని, దాని వలన దమ్మపేట నుండి ఎటువంటి ఆదాయం రావడంలేదని తెలిసి తీసివేశారని అందుకే ఇక్కడికి బస్సులు రావని ఈ బస్టాండ్ స్థలంలో ఏదైనా ఆదాయవనరులు వచ్చే కాంప్లెక్స్ లాంటిది నిర్మాణం చేపడితే మంచిదన్నారు. మరొక ప్రశ్నకు సమాధానంగా దమ్మపేట మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల రాదన్నారు. ఇక్కడ ప్రభుత్వ జూనియర్ కళాశాల వస్తే బిల్డింగ్ నిర్మాణాలు శిథిలంగా ఉంటాయే తప్ప అందుకు అవసరమైన విద్యార్దులు సరిపడినంతగా ఈ ప్రాంతంలో లేరన్నారు. అదీగాక ఇక్కడ జూనియర్ కళాశాల కు ప్రభుత్వ లెక్చరర్లు రావాలంటే వారికి కావలపిన వసతి సౌకర్యాలు ఇక్కడలేవని అన్నారు. ఒక వేళ కళాశాల మంజూరు ఐనప్పటికీ లెక్చరర్లు రారని అన్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల లెక్చరర్లు లేక నీర్వీర్యంగా ఉన్నాయన్నారు. అనంతరం రాజకీయంగా మీరెక్కడినుండి పోటీలో ఉండబోతున్నారంటే అందుకు సమాదానంగా కాలం నిర్ణయిస్తుందని అన్నారు. కార్యక్రమంలో వైస్‌యంపిపి దారా మల్లిఖార్జునరావు, బండ్ల లక్ష్మయ్య, జలగం వాసుబాబు, రావుల శ్రీను, చీకటి మురళి, కృష్ణారెడ్డి, రామకృష్ణ, చారి, పాకనాటి శ్రీనివాస్, పుల్లారావు, పందేటి వెంకటేశ్వరరావు, కోట వెంకట్, గట్ల వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# గెలుపే లక్ష్యంగా యల్.డి.యమ్: పొదెం వీరయ్య

*అన్నపురెడ్డిపల్లి, మే 18, ప్రభాతవార్త*

రానున్న ఎన్నికలలో కాంగ్రేస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఏఐసిసి ఆదేశాల మేరకు యల్.డి.యమ్(లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్ ఇన్ రిజర్వ్ కాన్స్టెన్సీ) ను ఏర్పాటు చేయటం జరిగిందని డిసిసి జిల్లా అధ్యక్షులు, భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు పొదెం వీరయ్య అన్నారు. లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ మిషన్‌లో భాగంగాగురువారం కాంగ్రేస్ మండల అధ్యక్షులు వనమా గా ంధీ అధ్యక్షతన మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీ న్విహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశంలో పలువురు మాట్లాడుతూ కర్నాటకలో కాంగ్రేస్ గెలుపుకు బీజంపడిందని, అక్కడి గెలుపుకు



యల్.డి.యమ్ కారణమని, రానున్న ఎన్నికలలో తెలంగాణాలో కాంగ్రేస్‌ను అధికారంలోక తెచ్చేందుకు పార్టీలో విభేదాలకు తావివ్వకుండా అందరూ కలిసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ సమావేశంలోటిపిసిసి మెంబర్, ములకలపల్లి జడ్పీటిసి సున్నం నాగమణి, అశ్వారావుపేట యల్.డి.యమ్ ఇన్‌చార్జ్ అర్జునరావు, పినపాక నియోజకవర్గ యల్.డి.యమ్ ఇన్‌చార్జ్ ధర్మారావు, మైనారిటీ జిల్లా అధ్యక్షులు



మహమ్మద్ ఖాన్ , దమ్మపేటమండల అధ్యక్షులు సత్యప్రసాద్, ములకలపల్లి మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, అశ్వారావుపేట మండల అధ్యక్షులురాంబాబు, చంద్రుగొండ మండల అధ్యక్షులు గోవిందరెడ్డి, జిల్లా మహిళా జనరల్ సెక్రటరీ పొదిలి జ్యోతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామ్‌లక్ష్మణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి:ఎమ్మెల్యే

*దమ్మపేట, మే 18 ప్రభాతవార్త:*

మండలంలోని దమమపేట నుండి మల్లారం, అప్పారావుపేట పామాయిల్ కర్మాగారానికి వెళ్ళే దారిలో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఆదేశించారు. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపద్యంలో ప్రెస్‌క్లబ్ సభ్యుల వినతి మేరకు ఎమ్మెల్యే గురువారం ఆ రహదారిని పరిశీలించారు. 20 రోజుల వ్యవధిలో రెండు ప్రమాదాలు జరగడంతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొందని సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ఆర్‌అండ్‌బి అదికారులతో



మాట్లాడి వెంటనే ప్రమాదం జరిగే ప్రదేశాలను పరిశీలించి వేగ నిరోధక సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# సాంకేతిక సమస్యలతో దరఖాస్తులు చేయని అభ్యర్ధులు

**- గడువు పొడిగించాలని డిమాండ్**

*నడిగూడెం మే 18 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలని ఎంతో కష్టపడి చదువును చెప్పించారు. చదువే పనిగా పెట్టుకొని నిరంతరం శ్రమించి డిగ్రీలు సంపాదించుకున్నారు. ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడాలని తల్లిదండ్రుల కోరికలు నెరవేర్చాలని, అనుకున్న లక్ష్యాలు సాధించుకో వాలనే ఉద్దేశ్యంతో ఎన్నో వ్యయప్రయా సలకులోనై చదువుకునా న్నరు. కోచింగ్‌లకు సైతం వెళ్లి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. నిరంతర సాధనతో అనుకున్న లక్ష్యం సాధించవచ్చనే ఒకే ఒక నమ్మకంతో పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చదువుకున్న చదువుకు సార్ధకత చేకూరాలంటే ఉద్యోగాన్ని సంపాదించి నేర్చుకున్న విజ్ఞానాన్ని పది మందికి పంచాలనుకున్నారు. భావి భారత పౌరులను తయారు చేయాలనుకున్నారు. దేశానికి విజ్ఞానవంతులను అందించి దేశాభివృద్ధిలో వారిని భాగస్వాములు చేయాలనే మంచి సంకల్పంతో ఆశయాలతో ఉన్న నిరుద్యోగ అభ ్యర్థులకు నిరాశే ఎదురైంది. సాంకేతిక సమస్యలు ఏర్పడంతో అభ్యర్ధు లు ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. ఉద్యోగావకాశాలు కోల్పో తున్నామని పలువురు నిరుద్యోగ అభ్యర్ధు లు ఆవేదన వ్యక్తం చేస్తునా న్నరు. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనార్టీ, సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలున్నాయి. సంక్షేమ గురు కుల సొసైటిల పరిధిలోని డిగ్రీ, జూనియర్ కళా శాలల్లో లెక్చరర్స్, లైబ్రేరి యన్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. మూడు, నాలుగు రోజులుగా సాంకేతిక సమ స్యలు ఏర్పడటంతో దరఖాస్తులు చేసుకోలేక పో యామని అభ్యర్ధులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 17న గడువు ముగియడంతో ఏమీ చేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది.




## గ్రామంలో పారిశుద్ధ్య నిర్మూలనకు కృషిచేస్తా



*దమ్మపేట రూరల్ ,మే 18 ప్రభాతవార్త :*

పట్టణంలో గ్రామ పారిశుద్యం, నీటి వసతి, మౌలిక సధుపాయాల కల్పనకు కృషి చేస్తానని నూతనంగా విధులను చేపట్టిన పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురవారం స్థానిక పంచాయితీ కార్యాలయంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు శాలువాతో సత్కరించారు. అనంతరం కార్యదర్శి మాట్లాడుతూ తాను గ్రామాభివృద్దికి కృషి చేస్తానన్నారు. 2003లో మహబూబ్‌నగర్ లో తాను ఉద్యోగనియామకం చేపట్టానని, అప్పటి నుండి 18 సంవత్సరాలు ఆ జిల్లాలోనే విధులు న్విహించానన్నారు. అటుపిమ్మట 21లో కరీంనగర్, 22లో జూలూరుపాడు, 23లో దమ్మపేటలో కార్యదర్శిగా చేస్తున్నానన్నారు. కార్యదర్శిని సత్కరించిన వారిలో ఉపసర్పంచ్ దారా యుగంధర్, వేణుగోపాల ఆలయకమిటీ చైర్మన్ వీరేశ్వరరావు, మహంకాళి సత్యనారాయణ, దొడ్డా సుబ్బారావు, దారా మాధవరావు, అడపా సాయి, మండవల్లి సురేష్, చారుగుండ్ల ప్రదీప్ తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన నాయకులు

*అశ్వారావుపేట టౌన్, మే 18 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గాండ్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించడం జరిగింది. స్థానిక సిఐ బాలకృష్ణ రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి టాస్ వేసి పోటీను ప్రారంభించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ యువతకు క్రీడలు శారీరక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో దాదాపు 61టీమ్‌లు పాల్గొనడం చాలా సంతోషకరమైన విషయాలను వేసవి నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకొని పోటీలను నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ప్రధమ స్థానంలో నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సహకారంతో రూ.40,116లు అందజేయగా ద్వితియ బహుమతి రూ.20,116లు, తృతీయ బహుమతి రూ.12,116లుగా అందజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి, వెంకన్నబాబు, భూక్యా చిలకమ్మ, భూక్యా ప్రసాద్, మాలోత్ అలీబాబు, నవీన్ నాయక్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును ప్రారంభించిన జెడ్పీటిసి పైడి

*దమ్మపేట, మే 18 ప్రభాతవార్త:*



మండల పరిధిలోని పెద్దగొల్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు గురువారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రజా శ్రేయస్సు కొరకు ప్రజల పక్షాన నిలబడి వారి జీవితాలలో వెలుగులు నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రి కెసిఆర్ కంటివెలుగును ప్రారంభించారని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జుననరావు, జగం వాసు, అచ్యుతరావు, యోగానంద్, యార్లగడ్డ బాబు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా భవిష్యత్ ఎంచుకోవాలి

## -విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేత







***కారేపల్లి, ప్రభాతవార్త, మే 18***

విద్యార్థులు ప్రారంభం నుండే భవిష్యత్‌లో ఏమికావాలో లక్ష్యాన్ని ఎంచుకుని నడుచుకోవాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. ఎంపిడివో కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సిఎం కప్ 2023 క్రీడల పోటీలలో విజేతలకు గురువారం ప్రశంసా పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లల ఉన్నతిని తల్లిదండ్రులు అవగాహన చేసుకుని వారి అభిష్టాలకు అనుగుణంగా విద్యను కొనసాగించాలని కోరారు. నేటి సమాజంలో అనేక మంది ఆడిపిల్లలకు చిన్న వయసులోను వివాహం చేసి వారి జీవితాన్ని అంధకారం చేస్తున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో మెలుగుతూ చక్కగా చదువుకుని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరు ఆంగ్లం సబ్జెక్టును తరచుగా నేర్చుకోవాలని లేనిచో పోటీ పరీక్షలలో విజేతలు కావడం కష్టతరమౌతుందన్నారు. గ్రామీణ స్థాయి విద్యార్థులలో విద్యతోపాటు క్రీడలలో మంచి ప్రావీణ్యత ఉందని, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికి కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి కప్ పేరుతో నిర్వహిస్తున్న ఈ క్రీడలు ఎంతో మంది చిన్నారులకు ఉజ్వల భవిష్యత్‌ను సమకూరుస్తుందన్నారు క్రీడాపోటీలలో పాల్గొన్న విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో చెరుకుమళ్ల శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి ఏకలక్ష్మీ, పిఇటిలు ఎం అంజయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైరా వార్త




## గ్రీష్మతాపానికి పేలిన పవర్ బ్యాంక్



***కారేపల్లి, ప్రభాతవార్త, మే 18***

కారేపల్లి క్రాస్‌రోడ్ నుండి కారేపల్లికి వస్తున్న ఆటోలో పవర్ బ్యాంకు ఎండ వేడిమికి పేలిపోయింది. ఎవరికీ ప్రమాదం జరగకపోయినా, ఏం జరిగిందోనని ఆందోళన పడ్డారు. కారేపల్లి క్రాస్ రోడ్ నుండి మొబైల్ పవర్ బ్యాంకు కలిగిన వ్యక్తి ఎంపిడివో కార్యాలయం సమీపానికి రాగానే ఒక్కసారిగా పేలింది. ఆ సమయంలో వచ్చిన శబ్దానికి ఆటో డ్రైవర్ పరిశీలించగా పవర్ బ్యాంకు పేలినట్లుగా గుర్తించారు. పవర్ బ్యాంకు వెంట తీసుకెళ్లే వ్యక్తులు తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ఇలాంటి ప్రమాదాలు జరిగే అవకాశాలు అదికంగా ఉన్నాయి.

## కారేపల్లి ఎంపివోగా చెరుకూరి

***కారేపల్లి, ప్రభాతవార్త, మే 18***



సింగరేణి ఎంపిడివో కార్యాలయంలో నూతన ఎంపివోగా చెరుకుమళ్ల శ్రీనివాసరావు గురువారం విదుల్లో చేరుతున్నట్లు ఎంపిడివోకు రిపోర్ట చేసారు. ప్రస్తుతం కారేపల్లిలో ఎంపివోగా పనిచేస్తున్న రాజారావు స్తానంలో ఖమ్మం రూరల్ మండలం నుండి శ్రీనివాసరావు వచ్చారు.

## సిరిపురంలో కంటి వెలుగు ప్రారంభం



***వైరారూరల్, మే18,ప్రభాతవార్త:***

వైరా మండలం కెజి సిరిపురం గ్రామం నందు రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మట్టూరి సత్యప్రసూనాంబ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి వవైరా జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఉదయలక్ష్మి, డాక్టర్ బాంధవి, కంటి వైద్యనిపుణులు వుండ్రు శ్యామ్‌బాబు, వైద్య సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్.హనుమంతరావు పాల్గొన్నారు.

**సిరిపురం గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ అందజేత**

వైరా మండలం సిరిపురం గ్రామపంచాయతీకి గ్రామస్థుడు కొంక వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన అల్లుడు, కూతురు చావా సత్యంబాబు, ఝాన్సి ఫ్రీజర్ బాక్స్‌ను విరాళంగా అందజేశారు. అందుకు గాను సిరిపురం గ్రామపంచాయతీ తరపున గ్రామ సర్పంచ్ మట్టూరి సత్యప్రసూనాంబ, గ్రామ కార్యదర్శి ఎస్.హనుమంతరావు, గ్రామ పెద్దలు ధాతలను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 5వ వార్డులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

***వైరా, మే18,ప్రభాతవార్త:***



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని సాయిబాబా మందిరం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీతప్రసాద్ విద్యుత్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత ప్రసాద్ మాట్లాడుతూ వార్డులో లో వోల్టేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందిపడుతున్న విషయాన్ని విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన విద్యుత్ అధికారులు వార్డులో సమస్యను తీర్చేందుకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ అధికారులకు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించిన విజయాబాయి



***కారేపల్లి, ప్రభాతవార్త, మే 18***

ఈనెల 29న మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను గురువారం వైరా నియోజకవర్గ నాయకులు, ఎంఎల్‌ఏ అభ్యర్థి విజయాబాయి ఆవిష్కరించారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రముఖ కంపెనీలకు సంబందించి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, సింగరేణి సర్పంచ్ ఆదెర్ల స్రవంతి, ఉప సర్పంచ్ మణికొండ నాగేశ్వరరావు, ఎండి హనీఫ్, వార్డు సభ్యులు వెంకన్న, భూక్యా మాన్‌సింగ్, ఎస్‌కె సైదులు, ఆదెర్ల ఉపేందర్, గుగులోతు రవి, లాకావత్ గోపి చందర్, హేమ్లా, ఇస్లావత్ రాజేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాస్తారోకో



***వైరా, మే18,ప్రభాతవార్త:***

వైరా మండలం గొల్లపూడి గ్రామంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలు కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అకాల వర్షాల వలన రైతులు పంటలు నష్టపోతే పండిన పంటను కొనుగోలు చేసేందుకు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. దళారులు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేస్తున్నారని ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట నష్టపరిహారం వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వలన పంటలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. రాస్తారోకో సందర్భంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రయాణీకులు అవస్థలకు గురయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి అనుచరులు



***కారేపల్లి, ప్రభాతవార్త, మే 18***

సింగరేణి మండలం తులశ్యా తండాలో వాంకుడోతు చిన్నా బుజ్జి కుమారుడి వివాహ మహోత్సవానికి గురువారం వైరా నియోజకవర్గ ఎంఎల్‌ఏ అభ్యర్థి, పొంగులేటి వర్గీయులు బానోతు విజయాబాయి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, సాపావట్ నాగులు, ఎండి హనీఫ్, ఆదెర్ల ఉపేందర్, భూక్యా మాన్‌సింగ్, ఎస్‌కె సైదులు, లాకావత్ గోపి, వాంకుడోతు చందర్, అజ్మీర హేమ్లా, పాల్గొన్నారు.

## పువ్వాళ్లను అభినందించిన గోపాల్‌రెడ్డి

***కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:***

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి గురువారం అభినందించారు. 2వ సారి డీసీసీ అధ్యక్షులుగా దుర్గాప్రసాద్ నియమితులు కావడంతో ఖమ్మం సంజీవరెడ్డి భవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. రానున్న ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం అని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్‌బాబు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ మండల నాయకులు నల్లమోతు వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.




## జేవీఆర్ మూర్తికి ఘన సన్మానం



*సత్తుపల్లి, మే18, ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థలో గత 35 సంవత్సరాల పాటుగా విధులు నిర్వహించే కార్మికులతో పాటు కింది స్థాయి ఉద్యోగులు మరియు పై స్థాయి ఉద్యోగులతో ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకొని ఇటీవల పదవీ విరమణ చేసిన సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ, టిబిజికె నాయకుడు జై శ్రీరామ్ మూర్తికి మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం శ్రమ శక్తి అవార్డుకు ఎంపిక చేసి కార్మిక శాఖ మంత్రి సిహెచ్. మల్లారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జేవీఆర్ ఓసీ బేస్ వర్క్‌షాప్ ఉద్యోగులు జేవీఆర్ మూర్తిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జేవీఆర్ మూర్తి మాట్లాడుతూ సింగరేణి సంస్థకు, కార్మికులకు అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర కార్మికల శాఖ మాత్యులు సీహెచ్ మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ ఇంచార్జి ఎస్ఇ పూర్ణ చంద్రరావు,ఇఇ మనోహర్, జేఈఈ రాజేందర్, జేఇ రవీందర్, డీసీ సెక్షన్ ఎలక్ట్రిషన్స్ దయాకర్, శ్రీనివాస్, రామారావు,ముజీర్, జానీ, సుధాకర్, ప్రవీణ్ కుమార్, నాగేశ్వరరావు, షఫి, సత్యనారాయణ, ఫోర్‌మెన్ రత్నాకర్, రాజారం, మెట్ల శ్రీను, ఖాజా, శ్రీధర్, యశ్వంత్‌రెడ్డి, బొలేమియా తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి
### వైఎస్ఆర్ టిపి నియోజకవర్గ ఇంచార్జి కవిత



*సత్తుపల్లి, మే18, ప్రభాతవార్త:*
ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సత్తుపల్లి మండల అధ్యక్షుడు శ్రీరామ వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సత్తుపల్లి మండలం, నారాయణపురం గ్రామ పంచాయతీ మరియు సధాశివునిపేట మరియు వేంసూరు మండలం భీమవరం గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ కూలీలకు సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి గడిపల్లి కవిత ఆధ్వర్యంలో ఎండ తీవ్రత ఎక్కువుగా ఉన్నందున మజ్జిగ ప్యాకెట్లు , బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువుగా ఉన్నందున ప్రభుత్వం ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు టెంట్, త్రాగడానికి మంచినీళ్ల ఏర్పాటు, పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే అందుబాటులో ఫస్ట్‌ఎయిడ్ బాక్స్ వంటి సౌకర్యాలు ఏమీ ఏర్పాటు చేయలేదని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైన తెలిపిన సౌకర్యాలను పని ప్రదేశంలో కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ టిపి నాయకులు మడిపల్లి రవి, మల్లాది బలరాం, మరియు వైఎస్ఆర్ టీపి వేంసూరు మండల అధ్యక్షులు చిలుకూరి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, సండ్ర చిత్రపటాలకు పాలాభిషేకం

*పెనుబల్లి, మే 18, ప్రభాతవార్త*
పెనుబల్లి మండల కేంద్రంలో షాదీఖానా నిర్మాణం పనుల కోసం రూ. 75 లక్షలు మంజూరు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మైనారిటీ సోదర సోదరీమణులు గురువారం పెనుబల్లి ప్రజాపరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్, మైనారిటి సోదర సోదరీమణులు పాల్గొని షాదీఖానా అభివృద్ధికి దోహదపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.



## నిప్పు పెట్టే క్రమంలో జాగ్రత్తలు తీసుకోండి
## - రైతులకు ఎంపిడిఓ విజ్ఞప్తి

*తల్లాడ, మే 18, ప్రభాతవార్త*



రైతులు, మండల ప్రజలు తమ పొలంలో చెత్తా చెదారం, వరి గడ్డికి నిప్పు పెట్టే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. పొలంలోని చెత్త చెదారం మొత్తం ఒక దగ్గర పేర్చి కాల్చడం వలన ఆ మంటలకు పొలాల దగ్గర్లోని అవెన్యూ ప్లాంటేషన్, ఇతర ప్లాంటేషన్‌లలో భాగంగా నాటిన మొక్కలు మొత్తం కాలిపోతున్నాయని, కాలిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటించే బాధ్యత మంట పెట్టిన రైతులదేనని, అలాగే అపరాధ రుసుము కూడా విధించనున్నట్లు, పోలీస్ కేస్ కూడా బుక్ చేయటం జరుగుతుందని తెలిపారు. రైతులు గమనించి తగు జాగ్రత్తలతో పొలం పనులు చూసుకోవాలని, ఈ విషయమై విస్తృత ప్రచారం చేసి మొక్కల పెరుగుదలకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీపై అవగాహన

*తల్లాడ, మే 18, ప్రభాతవార్త*



ఎఎన్‌సి క్లీనిక్ డాక్టర్ రత్న మనోహర్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు నార్మల్ డెలివరీ ప్రాముఖ్యత గురించి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు వేసుకోవాల్సిన, మందులు తీసుకోవాల్సిన ఆహారం గురించి అర్థమయ్యే రీతిలో వివరించారు. సాధారణ ప్రసవం తల్లాడ పిహెచ్‌సిలో చేయించుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్ కూడా అందిస్తున్నామని తెలిపారు. ఎండల తీవ్రతను గమనించిన డాక్టర్ రత్నమనోహర్, డాక్టర్ అల్తాఫ్‌లు తమ సొంత ఖర్చుతో గర్భిణీ స్త్రీలకు, ఓపికి వచ్చిన పేషెంట్లకు, ప్రజలందరికీ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్. రాజేశ్వరి, హెచ్‌వి వసంత, స్టాఫ్ నర్సు బిందు కళ, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం



*తల్లాడ, మే 18, ప్రభాతవార్త*
పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం అభినందనీయం అని ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి కొనియాడారు. స్థానిక బాల భారతి విద్యాలయంలో ఇటీవల పదవ తరగతి ఫలితాలు 10 జిపిఎ సాధించిన మున్నూరు కాపు విద్యార్థుల అభినందన సభ రిటైర్డ్ టిపిటిఎఫ్ కార్యదర్శి దాలంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు సన్మానించి, జ్ఞాపిక అందజేసిన అనంతరం పదవ తరగతిలో మున్నూరు కాపు విద్యార్థులు ప్రతిభ కనబరచటం అభినందనీయం అని, భవిష్యత్తులో కూడా మున్నూరు కాపు సంక్షేమం కోసం బృహత్తర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్, కోటగిరి ప్రవీణ్, వనిగండ్ల అశోక్, ఎర్రి నరసింహారావు, కోసూరి వేలాద్రి, గోగుల వెంకటేశ్వరరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి



*కల్లూరు, మే 18, ప్రభాతవార్త*
కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య 90 మంది లబ్దిదారులకు 90 లక్షల విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే రోజుల్లో కూడా ప్రతి ఒక్కరు మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్కినేని రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిడిఓ రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన జలగం



*కల్లూరు, మే 18, ప్రభాతవార్త*
మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో సాయిని రామారావు, వారి కుటుంబాన్ని, కార్యకర్తలను మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు గురువారం పరామర్శించారు. చాలా రోజుల తరువాత మండలానికి రావడంతో పరిసర గ్రామాల కార్యకర్తలు, నాయకులు, అభిమానులు జలగం వెంకటరావును చూసేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా జలగం వెంకటరావు ప్రతి ఒక్కరిని పేరు పేరునా పలకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోటకూర శేషగిరిరావు, మల్లాది శేషగిరి, మల్లేశ్వరరావు, తాళ్ళూరి వెంకటేష్, జాల అప్పారావు, ఉబ్బన కరుణాకర్, రంగారావు, దినకర్, గంగవరపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పువ్వాళ్ళను సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు



*కల్లూరు, మే 18, ప్రభాతవార్త*
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్‌ను కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు గురువారం ఖమ్మం పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం బ్రహ్మారెడ్డి, వణుకూరి నర్సింహారెడ్డి, గోసు వెంకట కృష్ణ, బాలకృష్ణ, కృష్ణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఓవర్‌లోడ్‌ను అధిగమించేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు



**కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం జాస్తిపల్లిలో విద్యుత్ ఓవర్ లోడ్‌ను అధిగమించేందుకు వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు గురువారం అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. కొత్త లింగాల ట్రాన్స్‌కో ఏడిఈ వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్. శ్రీనివాసులు సారథ్యంలో సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. విలువైన ట్రాన్స్‌ఫార్మర్లను, కరెంటు స్థంబాలను ఏర్పాటు చేసి ఓవర్ లోడును అధిగమించేందుకు మెరుగైన విద్యుత్ అందించేందుకు కృషి చేసినందుకు ట్రాన్స్‌కో ఏడీఈ, ఏఈ, లైన్‌మెన్ శ్రీనివాసరావు, ఎస్ఎల్ఐ కర్ణాకర్, జెఎల్ఎం రాంచందర్, కొత్తపల్లి కోటయ్యకి ఉపసర్పంచ్ బత్తుల పుల్లయ్య, కొత్తలింగాల కోటమైసమ్మ ఆలయ కమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, బత్తుల వెంకటస్వామి, దేవెళ్ల కృష్ణయ్య, దేవళ్ళ నాగేశ్వరావు, పంచాయతీ సిబ్బంది కల్లెపల్లి సుదర్శన్, గొర్రెపాటి రామయ్య, మారగాని నాగేశ్వరావు రైతులు, వినియోగదారులు, గ్రామస్తులు కృత్ఞతలు తెలిపారు.

## ముచ్చర్లలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు

**కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:**

స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో సర్పంచ్ జాయి లూసీ ఆధ్వర్యంలో గ్రామంలోని సైడ్ డ్రైనేజీలో పూడిక తీయించి పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి బి. రవికుమార్, హెల్త్ సిబ్బంది శ్రీనివాసరావు, చంద్రిక, ఆశా కార్యకర్తలు, పంచాయితీ సిబ్బంది అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలో సాధారణ ప్రసవం



**కామేపల్లి, మే 18 ప్రభాతవార్త :**

కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సాధారణ ప్రసవం జరిగిందని డాక్టర్ నెల్లూరి చందన తెలిపారు. మండల పరిధిలోని నెమలిపురికి చెందిన గర్భిణీ మహిళలకు పురిటి నొప్పులు రావడంతో కాన్పు నిమిత్తం వైద్యశాలకు రావడంతో ఆమెకు సాధారణ ప్రసవం చేయడం జరిగిందన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాప్ నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మధిరలో సీపీఎం విజయం ఖాయం : పోతినేని

**ముదిగొండ, మే 18, ప్రభాతవార్త :**

రానున్న సాధారణ ఎన్నికలలో మధిర నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్ధి విజయం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. గురువారం ముదిగొండలో మచ్చవీరయ్య భవనంలో జరిగిన జోన్ స్దాయి సమావేశం మందరపు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో మోదీ గద్దె దిగితెనే ప్రజలకు బతుకు అని కార్పొరేట్ రుణాలను మాపి చేసి ప్రజలపై పెనుబారాలు మోపుతున్నారు.

అరడజను మంది పెట్టుబడి దారుల చేతుల్లో 140 కోట్ల మంది ప్రజల జీవితాలను దుర్భరంగా మార్చారని, ఆహార భద్రత చట్టం అట్టకెక్కించారని అన్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు మరీంత విస్తృతంగా అమలు చేయాలి, మతాల మధ్య చిచ్చు రాజేసి హిందుత్వ ఎజెండా ఎన్నికల్లో గెలుస్తుంది. సీబీఐ ఈడీ వంటి కాజ్యాంగ సంస్థల ద్వారా ప్రతిపక్షాలను భయపెడుతుంది. లౌకిక వాదులు ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగం కాపాడుకోవటానికి ముందుకు రావాలి, కమ్యూనిస్టు ఏజెండా లేకుంటే దేశానికి భవిష్యత్తు కష్టం అని త్యాగాలతో నిర్మితమైన ప్రాంతం తెలంగాణ అని మతోన్మాద బీజేపీని

## అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజలు మరోమారు ఆశీర్వదించాలి





**కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:**

అభివృద్ధి సంక్షేమం కోసం ప్రజలు మరోమారు ఆశీర్వదించాలని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, డిసిసిబి అధ్యక్షులు కురాకుల నాగభూషణం, ఎంపిపి బానోత్ సునీత, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య కోరారు. కామేపల్లి మండలం పండితాపురం శ్రీనివాస ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని ప్రసంగించారు. కొంతమంది ఎక్కడి నుండో ఇక్కడికి వచ్చి స్వార్ధపూరిత రాజకీయాలకు తెర లేపుతూ కాకమ్మ కబుర్లు చెపితే ఇక్కడి ప్రజలు నమ్మరని వారికి రాబోవు ఎన్నికల్లో తగిన బుద్ది చెప్తారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ఒక రోల్‌మోడల్‌గా చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఓ విజన్‌తో పనిచేస్తున్నారన్నారు. కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి శ్రీరామరక్ష అన్నారు. ప్రజల అండదండలు ఉన్నంతకాలం సీఎంను ఎవ్వరూ ఏం చేయలేరన్నారు. రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి రోల్‌మోడల్ అన్నారు. అభివృద్ధి ప్రభుత్వానికి అందరు అండగా నిలవాలని కోరారు. ఈ సమ్మేళనం సర్పంచ్‌లు మూడ్ దుర్గాజ్యోతి, జాటోత్ జాయ్ లూసీ, బి. రవి, ఎల్. భీమా, ఎంపిటిసిలు సునీత, జిల్లా పార్టీ నేతలు మూడు కృష్ణప్రసాద్‌నాయక్, వడియాల కృష్ణారెడ్డి, సొసైటీ అధ్యక్షులు చిదంబరరావు, ఆలయకమిటి చైర్మెన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, కీసర విష్ణువర్ధన్‌రెడ్డి, మాలోత్ సరిరాంనాయక్, కేళోత్ భాస్కర్‌నాయక్, కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, ఎల్లమద్ది నరసింహారావు, ధారావత్ రాందాసునాయక్, మూడు శ్రీను, కొమ్మినేని శ్రీనివాసరావు, డి. మాధవరావు, విఠల్, సిహెచ్ హరి తదితరులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు, అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు.

## మండలంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు



**తిరుమలాయపాలెం, మే 18, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని పలు గ్రామాల్లో పారిశుధ్య అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లో డ్రైనేజీల దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఈ నెల 17 నుండి 23వరకు పారిశుధ్య వారోత్సవాల్లో గ్రామాల్లోని అంతర్గత రోడ్లు ముల్లకంపలను తొలగించి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాలను పంచాయితీ కార్యదర్శులు నీరుగారిస్తున్నారు. మండుటెండలకు పల్లె ప్రకృతి వనాలు నర్సరీలు విలవిలాడుతున్నాయి. వెదుళ్ళ చెరువు గ్రామంతో పాటు మరికొన్ని గ్రామాలు ఇలానే ఉన్నాయి. వెదుళ్ళ చెరువు గ్రామ పంచాయితీ కార్యాలయం 10గంటల వరకు తాళాలు తీయకపోవడం శోచనీయం. గ్రామంలోని ఆంజనేయస్వామి గుడి సైడ్ కాల్వలో పశువుల మల మూత్రాలు చేరి దుర్వాసన వస్తున్నా పట్టించుకునే నాధుడు లేడని ప్రజలు ఆరోపిస్తున్నారు. శానిటేషన్ వర్క్ చేయట్లేదని కనీసం బ్లీచింగ్ కూడా చల్లట్లేదని ఎస్సీ కాలనీలో బజార్లో వెండి ముళ్ళకంప పిచ్చి చెట్లు చేరి అధ్వాన్నంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎంపీడీవో జయరాం వెదుళ్ళ చెరువు పంచాయితీ వర్కర్స్‌తో మాట్లాడారు. కార్యదర్శులు అలసత్వం ప్రదర్శిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.






## రైతులు భూసార పరీక్షలు తప్పక చేయించాలి



**నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్త:**

ప్రతి రైతు తమ పంట పొలాలలో భూసార పరీక్షలు (మట్టి నమూనా పరీక్షలు) తప్పని సరిగా చేయించుకుని దాని ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని కూసుమంచి ఏడిఏ ఎస్. విజయచంద్ర వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు



వ్యవసాయశాఖ సహకారంతో దేశి విద్యార్ధులు, ఇఫ్‌కో కంపెనీ అధికారులు మండలంలోని వివిధ గ్రామాలలోని రైతుల పొలాలలో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షల పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఎస్. విజయచంద్ర మాట్లాడుతూ నానో యూరియా, డిఏపి వాడకం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాధాన్యతను ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఏవో కే. అరుణ, ఏఇవో దుర్గాభవానీ, సింగారెడ్డిపాలెం విలేజ్ కోఆర్డినేటర్ మైసా శంకర్, ఇఫ్‌కో రైతు శిక్షణా కేంద్రం అధికారి రాఘవయ్య, దేశి విద్యార్ధులు ప్రవీణ్, రామారావు, రాధాకృష్ణ, రైతులు రామకృష్ణ, సీతారాములు, కోటేశ్వరరావు తదిరతులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలి



**నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్త:**

అర్హులైన లబ్ధిదారులకు సొంత ఇంటి స్దలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల నాయకుడు రచ్చ నర్సింహరావు డిమాండ్ చేసారు. గురువారం చెన్నారం గ్రామంలో సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సిపిఎం పార్టీ ముద్రించిన కరపత్రాలను ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చెన్నారం గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి ఎస్‌కే. మదార్, సభ్యులు చింతమళ్ళ వెంకన్న, పిచ్చయ్య, తిరుమలి తదితరులు పాల్గొన్నారు.

దేశంలో బొంద పెట్టాలని, ఆర్ఎస్ఎస్ భావజాలం దేశానికి పెను ప్రమాదం, చాతుర్వర్ణ వ్యవస్థ అమలు చేయాలని, బీజేపీ కుట్రగలు చేస్తుందనీ, రాజ్యాంగం మన దేశంని సంపూర్ణ వ్యవస్థ మార్చిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బండి పద్మవాసిరెడ్డి, వర ప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, మండల నాయకులు టీఎస్ కళ్యాణ్, వేల్పుల భద్రయ్య, ఇరుకు నాగేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, మందారపు పద్మ, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు బట్టు రాజు, మెట్టెల సతీష్, నాయకులు చెట్టుబోయిన వెంకటేశ్వర్లు, యారాకల ఉపేందర్, సురేష్, లింగయ్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో జగన్నాధపురానికి ప్రథమస్థానం



ములకలపల్లి, మే 18 (ప్రభాతవార్త) : నీటి సంరక్షణకు చేసిన కృషికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు జాతీయ నీటి అవార్డుల విభాగంలో ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామపంచాయతీకి జాతీయస్థాయిలో ప్రథమస్థానంలో అవార్డు సాధించడం పట్ల కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి నుంచి జిల్లా జాతీయ స్థాయిలో ప్రథమస్థానంలో అవవార్డు వచ్చినట్లు లేఖ పంపినట్లు ఆయన తెలిపారు. నీటి సంరక్షణకు చేపట్టిన చర్యలు ఫలితంగా జిల్లాకు 2022 సంవత్సరానికి మొదటి అవార్డు సాధించామని, నీటి సంరక్షణ చర్యల్లో భాగస్వాములైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలని గవర్నర్‌కు వినతి

కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 18 - ప్రభాతవార్త: సింగరేణి డెవలప్‌మెంట్ ఫోరం జిల్లా సింగరేణి ప్రాంతంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌కు ఫోరం అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్ విన్నవించారు. వినతి పత్రాన్ని అందించారు. సింగరేణి ప్రాంతంలో విద్యార్థులకు చదువుకోవడానికి ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరారు. నీటులన, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో కనీసం 10 సంవత్సరాలు అన్ని కాంట్రాక్టు పనులు లోకల్ వ్యక్తులు కానీ సంస్థలకు మాత్రమే ఇవ్వాలని, దీనివల్ల మా నిధులు మాకే అని నినాదం కొంత వరకైనా సాధ్యమవుతుందని అన్నారు. సింగరేణి ఓసీ ప్రభావిత ప్రాంతంలో కనీస విద్య అవకాశాలు కల్పించడంలో సింగరేని పూర్తిగా విఫలమైందని, సింగరేని ఓసీ ప్రభావిత ప్రాంతాలన్నీ కూడా గిరిజన దళిత తండాలు గ్రామాలు వారికి ఉచిత వైద్యం అందించడం లేదు కనీస వైద్య శిబిరాలు కూడా నిర్వహించడం లేదని అన్నారు. ఓసీ ప్రభావిత ప్రాంత యువతకు ఉపాధి కల్పించడంలో సింగరేని పూర్తిగా విఫలమైందని,



చదువుకున్న యువతకు కనీసం స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం కూడా నిర్వహించడం లేదని, ఓసీ నిర్వాసితులకు పరిహారం ఇవ్వడంలో కూడా వివక్ష చూపుతోందని, అన్ని సమస్యలను పరిస్కరించాలని కోరారు.



## సింగరేణి సంస్థలో ఉద్యోగ అదృష్టం

### -మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్

మణుగూరు, ప్రభాతవార్త, మే 18: సింగరేణి వంటి గొప్ప సంస్థలో ఉద్యోగం దొరకడం గొప్ప అదృష్టం అని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్ అన్నారు. ఆయన గురువారం జీఎం కార్యాలయంలో కారుణ్య నియామకం క్రింద సింగరేణిలో ఉద్యోగ పొందుతున్న అనపర్తి భాస్కర్‌కు ఉద్యోగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగం ప్రత్యక్షంగా సంస్థ అభివృద్ధికి అదేవిధంగా కుటుంబ పోషణకు పరోక్షంగా రాష్ట్ర ప్రగతికి దోహదపడుతుందన్నారు. ఉద్యోగ విరమణలో వచ్చే లక్షల కంటే తమ బిడ్డల భవిష్యత్ ముఖ్యమని ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లిదండ్రుల గొప్ప మనస్సును స్ఫూర్తిగా తీసుకొని నాగాలు లేకుండా క్రమ శిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. సంస్థ పురోభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి సంగల రమేష్, టిబిజికెస్ బ్రాంఛి ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రావు, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ డిపార్ట్‌మెంట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డైరెక్టర్ (పా)



కొత్తగూడెం, మే 18 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్‌లోని సివిల్ డిపార్ట్‌మెంట్‌తో పాటు సంస్థ వ్యాప్తంగా ఉన్న అన్ని సివిల్ డిపార్ట్‌మెంట్‌లలో అధికారులు పాత పద్ధతులకు స్వస్తి పాలకాలని డైరెక్టర్ (పా) బలరాం అన్నారు. గురువారం కార్పోరేట్ సివిల్ డిపార్ట్‌మెంట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. క్వార్టర్లలో చిన్న చిన్న మరమ్మతులు వెంటనే చేయాలని, నెలలతరబడి ఆలస్యం చేయవద్దన్నారు. ఎక్కువ మంది కాంట్రాక్టర్లను ఆహ్వానించి పనులు కేటాయించడం వల్ల ఆలస్యం జరగదని అన్నారు. అన్ని ధరఖాస్తులు, పనులకు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేయాలని అన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం పట్ల టీయుడబ్ల్యూజే(ఐజేయూ) హర్షం

ఖమ్మం, మే 18, ప్రభాతవార్త: గురువారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఖమ్మం నగర శివారు గోపాలపురం వద్ద ఇరిగేషన్ శాఖకు చెందిన 23 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల టీయుడబ్ల్యూజే(ఐజేయూ) హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ మేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కృషి మేరకు ఈ స్థలాల కేటాయింపు జరిగిందని సంఘం జిల్లా కమిటీ తెలిపింది. సుదీర్ఘకాలంగా ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు అండగా నిలబడి ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా మంత్రి అజయ్‌కుమార్ పట్టువదలని విక్రమార్కునిలా జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు కోసం కృషి చేశారని ఐజేయూ జిల్లా కమిటీ తెలిపింది. వీలైనంత త్వరలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందజేయాలని కోరుతూ విశేష కృషి చేసిన మంత్రి అజయ్‌కుమార్‌కు, ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులకు, అధికార యంత్రాంగానికి టియుడబ్ల్యూజే (ఐజేయూ) కృతజ్ఞతలు తెలిపింది. కృతజ్ఞతలు తెలిపిన వారిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె రాంనారాయణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర అధ్యక్ష, కార్యదర్శులు మైసా పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్, ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కూరాకుల గోపి, కోశాధికారి నామా పురుషోత్తం, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆలస్యం అప్పారావు, జాకీర్, ప్రెస్‌క్లబ్ సభ్యులు ఉన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపునకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం

### ఖమ్మం జర్నలిస్టులకు 23 ఎకరాలు కేటాయిస్తూ ఎకగ్రీవ ఆమోదం

### టియుడబ్ల్యూజే(టిజెఎఫ్) ఆధ్వర్యంలో సీఎం,మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం



ఖమ్మం, మే 18, ప్రభాతవార్త: 20 ఏళ్ల జర్నలిస్టుల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సీఎం కేసీఆర్ ఖమ్మంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు చేస్తాననే మాటకు కట్టుబడి ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, రాష్ట్ర ప్రెస్ అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణల కృషి మేరకు ఇళ్ల స్థలాలు ప్రక్రియను హైదరాబాదులో జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో సీఎం కేసీఆర్ ఆమోదించడం పట్ల జిల్లాలోని టియుడబ్ల్యూజె(టిజెఎఫ్) (టిజెఎఫ్) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ ఎదురుగా గురువారం సీఎం కేసీఆర్, మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా .టియుడబ్ల్యూజె (టిజెఎఫ్)జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, .టియుడబ్ల్యూజె (ఐజెయు) జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబ శివరావు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, బొల్లం శ్రీనివాసరావు, టెంజూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజనీకాంత్‌లు మాట్లాడుతూ ఇల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం కేసీఆర్‌ను మెప్పించి క్యాబినేట్ ఆమోదంకు కృషి చేసి జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇండ్ల స్థలం ఇప్పించేందుకు కృషి చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా సహాయ కార్యదర్శి జానిపాషా, టివిజెఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, ఫయాజ్, మంద శరత్, ఫోటో గ్రాఫర్‌ల అధ్యక్షులు రాజు, రవి, నగర కమిటీ కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, టెంజు అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, అశోక్, పొన్నె బోయిన పానకాలరావు, జీవన్‌రెడ్డి, ఉల్లోజు రమేష్ కుమార్, బిక్కి గోపి, ముత్యాల కోటేశ్వరారావు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ సమస్యలు పరిష్కరించాలని మేయర్‌కు వినతి

### -సానుకూలంగా స్పందించిన మేయర్ నీరజ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం మేయర్ చాంబర్ నందు ఖమ్మం గ్రానైట్ టైల్స్, పాలిసింగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేయర్‌ని కలిసి కైకొండాయిగూడెం పరిధిలో గల గ్రానైట్ పారిశ్రామిక వాడల నందు వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, త్రాగునీరు వంటి మౌలిక వసతులను కల్పించాలని, నగర మేయర్ పునుకొల్లు నీరజకి వినతిపత్రం అందజేశారు. స్పందించిన మేయర్ సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే మౌలికవసతులు సమకూరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరవ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, అసోసియేషన్ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఉపాధ్యక్షులు రంగారెడ్డి, భీష్మా రెడ్డి, కార్యదర్శి విజయభాస్కర్, సంయుక్త కార్యదర్శి కిరణ్‌కుమార్, శ్రీనివాస్, ట్రెజరర్ సుల్తాన్, ఈసీ మెంబర్లు శ్రీనివాస్, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.